# ఓటమి భయంతో టీడీపీ నేతలు

## గుడికి తాళాలు వేసారు

విశాఖపట్నం,పశ్చిమ నియోజకవర్గ అభ్యర్థి ఆడారి ఆనంద్ కుమార్ భారీ ర్యాలీ నిర్వహించారు. నూకాలమ్మవారికి పూజలు చేసి ర్యాలీగా నామినేషన్ అభ్యర్థి ఆడారి ఆనంద్ కుమార్, రాజ్యసభ సభ్యులు వైవి సుబ్బారెడ్డి బయలుదేరారు. సుబ్బారెడ్డి మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ఆశీస్సులతో పశ్చిమ నియోజకవర్గం అభ్యర్థిగా ఆడారి ఆనంద్ కుమార్ నామినేషన్ జరుగుతుంది. నియోజకవర్గంలో అత్యంత ప్రసిద్ధి చెందిన నూకాలమ్మ వారి ఆశీస్సులు తీసుకోవడం ఎంతో శుభకరం. ఆడారి ఆనంద్ కుమార్ మంచి మెజార్టీతో గెలవాలని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసామన్నారు. విశాఖ పార్లమెంట్ అభ్యర్థిగా బొత్స ఝాన్సీ మెజార్టీతో గెలిపించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. తెలుగుదేశం పార్టీ ఓటమి భయంతోనే గుడికి తాళాలేశారని సుబ్బారెడ్డి మండిపడ్డారు.

RNI No : APTEL 2020/80757

www.sreeprasthanam.in

# శ్రీ ప్రస్థానం

మన దేశం..మన హక్కు

తెలుగు దినపత్రిక

విలేఖరులు కావలెను

ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాల వ్యాప్తంగా " శ్రీ ప్రస్థానం దినపత్రికలో " పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, సిసి ఇంచార్జులు, మండల స్థాయి పాత్రికేయులు కావలెను. సమాజంలో జరిగే ప్రతి విషయాన్ని ప్రజల ముంగిటకు తీసుకెళ్లాలనే ఆసక్తి, అనుభవం ఉన్నవారికి ప్రధాన్యత ఉంటుంది.

పెరుమాళ్ళ వర ప్రసాద్

సంప్రదించవలసిన నంబర్లు

94916 28386 85220 22029

Land Line No : 08517 224194

కర్నూలు సంపుటి : 04 సంచిక : 03 శనివారం 20-04-2024 పేజీలు :04 వెల:రూ.2.00

# 'మా విశ్వాసంపై దాడి'.. రాహుల్, అఖిలేష్‌పై ప్రధాని మోదీ విమర్శలు



లక్నో: ప్రతిపక్ష కూటమిలోని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, ఎస్పీ నేత అఖిలేష్ యాదవ్‌పై ప్రధాని నరేంద్ర మోదీ విమర్శలు గుప్పించారు. మోదీ ఉత్తర ప్రదేశ్‌లోని అమ్రోహా నిర్వహించిన లోక్‌సభ ఎన్నికల ప్రచార ర్యాలీలో శుక్రవారం పాల్గొని మాట్లాడుతూ ప్రతిపక్షాలపై ధ్వజమెత్తారు.'ప్రతి పక్షాలు మా(బీజేపీ) విశ్వాసంపై దాడి చేసి.. బంధు ప్రీతి, అవినీతి, బుజ్జగింపు రాజకీయలు చేస్తున్నాయి. మరోసారి ఉత్తరప్రదేశ్‌లో ఇద్దరు యువరాజులు కొత్త సినిమా తీస్తున్నారు. అయితే ఇప్పటికే వారు తీసిన సినిమాను తిరస్కరించారు. బంధు ప్రీతి, అవినీతి, బుజ్జగింపు రాజకీయలు ముసుగులోనే ప్రతీసారి ప్రతీపక్షాలు ఉత్తరప్రదేశ్ ప్రజలను ఓట్ల అడుగుతారు...ప్రతిపక్ష నాయకులకు మా విశ్వాసంపై దాడి చేస్తున్నారు. కానీ వాటికి మాపై దాడి చేసే అవకాశమే లేదు. ఇక్కడి కాంగ్రెస్ అభ్యర్థి భారత్ మాతాకి జై అనడానికి కూడా ఇబ్బంది పడతాడు. అయోధ్య రామ మందిరంలో రాముడి ప్రాణప్రతిష్ట? కార్యక్రమ ఆహ్వానాన్ని ఎస్పీ, కాంగ్రెస్ పార్టీలు తిరస్కరించాయి. ప్రతి రోజు ప్రతిపక్ష పార్టీలు రాముడిని, సనాతన ధర్మాన్ని దూషిస్తాయి. సమాజ్‌వాదీ పార్టీ నేతలు రాముడి భక్తులను కపటంతో కూడిన వ్యక్తులని బహిరంగా వ్యాఖ్యానిస్తారు' అని ప్రధాని మోదీ మండిపడ్డారు.

# దేశవ్యాప్తంగా తొలిదశ పోలింగ్ ప్రారంభం



**భారీగా ఏర్పాట్లు చేసిన ఎన్నికల సంఘం**

**తమిళనాడులో స్టాలిన్ సహా ప్రముఖుల ఓటు**

**రాజస్థాన్‌లో ఓటేసిన సిఎం భజన్‌లాల్ శర్మ**

**మధ్యప్రదేశ్‌లో ఓట్ వేసిన కమల్‌నాథ్**



న్యూఢిల్లీ,ఏప్రిల్19:దేశంలో తొలివిడత లోక్‌సభ ఎన్నికల పోలింగ్ శుక్రవారం ఉదయం ప్రారంభం అయ్యింది. తొలి విడతలో 21 రాష్ట్రాల్లోని 102 స్థానాలకు పోలింగ్ జరుగుతోంది. అలాగే అరుణాచల్ ప్రదేశ్, సిక్కిం రాష్ట్రాల్లోని అసెంబ్లీ నియోజకవర్గాల్లో పోలింగ్ కొనసాగుతోంది. ఉదయం నుంచే పెద్ద ఎత్తున ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవడానికి పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చారు. పలువురు నేతలు ఇప్పటికే తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. సీఎం స్టాలిన్, తమిళనాడు సౌత్‌లో తెలంగాణ మాజీ గవర్నర్ తమిళిసై, సేలంలో పళనిస్వామి, కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ మంత్రి పి చిదంబరం శివగంగ పోలింగ్ కేంద్రంలో ఓటు వేశారు. మాజీ ఆర్థిక మంత్రి పన్నీర్ సెల్వం, తమిళనాడు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు అన్నామలైతో పాటు పలువురు ప్రముఖులు ఓటు హక్కును వినియోగించుకుంటున్నారు. సినీ రంగానికి చెందిన ప్రముఖులు కూడా ఓటు వేశారు. రజినీకాంత్, కుష్బూ, కార్తీక్, అజిత్, శివకార్తీకేయన్ ఉదయాన్నే వచ్చి తమ ఓటు వేశారు. పోలింగ్ పక్రియ సాయంత్రం 6 గంటల వరకు కొనసాగనుంది. సమస్యాత్మక ప్రాంతాల్లో ఓ గంట ముందుగానే పోలింగ్ ముగియనున్నట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. గత ఎన్నికలకు ఈ ఎన్నికలకు చాలా తేడాలు ఉన్నాయి. ప్రస్తుతం తమిళనాడులో త్రిముఖపోరు నెలకొంది. డీఎంకే, ఏడీఎంకే, బీజేపీ కూటముల మధ్య హోరా హోరీ పోరు కొనసాగుతోంది. రాజస్తాన్‌లోనూ పోలింగ్ ప్రశాంతంగా మొదలయ్యింది. ఉదయం 7 గంటలకే పోలింగ్ పక్రియను ప్రారంభించారు ఎన్నికల అధికారులు. ఓటు హక్కు వినియోగించుకోవడానికి ఓటర్లు క్యూ లైన్లలో నిల్చున్నారు. రాజస్తాన్ సీఎం భజనలాల్ శర్మ తనకు కేటాయించిన పోలింగ్ కేంద్రానికి వచ్చి ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఇక మధ్యప్రదేశ్‌లో కూడా లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ పర్వం కొనసాగుతోంది. మాజీ సీఎం కమల్‌నాథ్ ఓటు హక్కు వినియోగించుకోగా ఆయన కుమారుడు, కాంగ్రెస్ నేత నకుల్ నాథ్ చింద్వారా లోక్‌సభ స్థానం నుంచి పోటీ చేస్తున్నారు. చింద్వారాలో పోలింగ్ కొనసాగుతోంది. తీవ్రమైన ఎండల నేపథ్యంలో ఉదయాన్నే వచ్చి ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఆసక్తి చూపుతున్నారు ఓటర్లు. దీంతో మధ్యాహ్నం సమయానికే మంచి పోలింగ్ శాతం నెలకొనే అవకాశం ఉన్నట్లు భావిస్తున్నారు.

# గుంటూరు వెస్ట్‌లో టీడీపీకి భారీ షాక్..

**వైసిఆర్‌సీపీలోకి కీలక నేతలు**



కాకినాడ,: ఎన్నికల వేళ గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో టీడీపీకి గట్టి షాక్ తగిలింది. టీడీపీకి చెందిన పలువురు కీలక నేతలు శుక్రవారం రాష్ట్ర వైద్యారోగ్యశాఖ మంత్రి విడదల రజిని ఆధ్వర్యంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సమక్షంలో వైఎస్‌ఆర్‌సీపీలో చేరారు.సీఎం వైఎస్జగన్ మోహన్‌రెడ్డి వారందరినీ ఆప్యాయంగా పలుకరించి, కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. కాకినాడ జిల్లా రాజానగరం నియోజకవర్గం ఎస్.టి.రాజపురం మేమంతా సిద్ధం బస్సు యాత్ర నైట్ స్టే పాయింట్ వద్ద చేరికల కార్యక్రమం జరిగింది.టీడీపీ నుంచి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి చేరిన వారిలో మాజీ కార్పొరేటర్ ఎస్.కెసైదా, మొండి బండ సంఘం జిల్లా అధ్యక్షుడు పి.కృష్ణ, టీడీపీ గుంటూరు జిల్లా ఉపాధ్యక్షుడు మేకల మాధవయాదవ్ తదితరులున్నారు.



# టీడీపీలో ఆ సీట్లు మార్పునకు నిర్ణయం..

**ఎల్లుండి అభ్యర్థులకు బీ - ఫారం లు అందజేత**

ఆంధ్రప్రదేశ్?లో ఎన్నికల హడావుడి ఊపందుకుంది. నిన్నటి నుంచి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం కావడంతో రాజకీయ వేడి మరింత పెరిగింది. ఇప్పటికే మొదటి రోజు అసెంబ్లీకి 236 నామినేషన్లు దాఖలయ్యాయి.లోక్ సభకు 46 నామినేషన్లు దాఖలయినట్లు రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ముకేష్ కుమార్ మీనా ప్రకటించారు. అయితే ప్రధాన పార్టీల అభ్యర్థులు రాబోయే మూడు నాలుగు రోజుల్లో నామినేషన్లు వేసేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. ఇక సీఎం జగన్మోహన్ రెడ్డి ఈనెల 25న పులివెందులలో నామినేషన్ వేయనున్నారు. పవన్ కళ్యాణ్ కూడా ఈనెల 23న పిఠాపురంలో నామినేషన్ దాఖలు చేయనున్నారు. నామినేషన్ల కార్యక్రమం ప్రారంభం కావడంతో ఇక ప్రచారం కూడా ఊపందుకోనుంది. ఇప్పటికే జనసేన అభ్యర్థులకు ఆ పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ బీ-ఫారంలు అందించారు.ఇక కూటమి పొత్తులో భాగంగా బీజేపీకి కేటాయించి అసెంబ్లీ, లోక్ సభ స్థానాల అభ్యర్థులకు ఇప్పటికే నామినేషన్ పత్రాలు అందించారు. నామినేషన్ల దాఖలు సమయంలో, అఫిడవిట్?లు సమర్పించేటప్పుడు ఎలాంటి చిక్కులు లేకుండా న్యాయనిపుణులను అందుబాటులో ఉంచారు. కొంతమంది తెలుగుదేశం పార్టీ అభ్యర్థులు కూడా ఇప్పటికే నామినేషన్లు దాఖలు చేయగా.. మిగిలిన వారికి ఈనెల 21వ తేదీన ఆ పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు ఫారం ? బీ లను అందించనున్నారు. ఈనెల 22 నుంచి 25 వరకు టీడీపీ అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయనున్నారు. ఆ నాలుగు రోజులు మంచి ముహూర్తాలు కావడంతో ఎక్కువగా నామినేషన్లు వేసే అవకాశం ఉంది. అయితే నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం కావడంతో సీట్ల విషయంలో ఉన్న గందరగోళానికి తెరదించాలని చంద్రబాబు నిర్ణయించారు. శనివారంలోగా పలు స్థానాల అభ్యర్థులను మార్పు చేసేలా చంద్రబాబు నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది.నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం కావడంతో తెలుగుదేశం పార్టీలో కొన్ని స్థానాల్లో అభ్యర్థుల మార్పుపై చంద్రబాబు దాదాపు ఓ నిర్ణయానికి వచ్చినట్లు తెలిసింది. వీటిలో అత్యంత కీలకంగా మారిన ఉండి అసెంబ్లీ స్థానం ఒకటి. ఇక్కడ సిట్టింగ్ ఎమ్మెల్యే రామరాజుకు టీడీపీ టిక్కెట్ ఇచ్చింది. దీన్ని వ్యతిరేకిస్తూ అప్పట్లోనే మాజీ ఎమ్మెల్యే శివరామరాజు అధిష్టానంపై ఆగ్రహం వ్యక్తం చేసారు. ఇది చాలదన్నట్లు కొత్తగా రఘురామకృష్ణం రాజుకు కూడా టిక్కెట్ ఇవ్వాల్సిన పరిస్థితి వచ్చింది. దీంతో చేసేదేమీ లేక తప్పనిసరి పరిస్థితుల్లో రామరాజుకు బదులు రఘురామ కృష్ణరాజుకు టిక్కెట్ ఇస్తున్నట్లు చంద్రబాబు ఇప్పటికే పార్టీ నేతలకు చెప్పినట్లు సమాచారం.

# 'తూర్పు' కొండల్లో ఉదయించిన సూర్యుడిలా



తూర్పుగోదావరి: సీఎం జగన్ బస్సు యాత్రకు ప్రజల నుంచి కనీవినీ ఎరుగని రీతిలో స్పందన లభిస్తోంది. ప్రజలతో మమేకమవుతూ ఉత్సాహంగా యాత్ర కొనసాగుతోంది.గోదావరి జిల్లాల్లో జన జాతరను తలపిస్తోంది. పల్లెల నుంచి పట్టణాల వరకూ తరలివచ్చిన జన సందోహంతో రహదారులన్నీ కిక్కిరిసిపోతున్నాయి. నడినెత్తిన సూరీడు 43 నుంచి 45 డిగ్రీల మధ్య ఉష్ణోగ్రతతో నిప్పులు చెరుగుతున్నా లెక్క చేయకుండా మహిళలు, వృద్ధులు, చిన్నారులు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని చూడాలని, ఆయనతో మాట కలపాలని రోడ్డుకు ఇరువైపులా బారులు తీరుతున్నారు. ఆయనకు అప్యాయంగా స్వాగతం పలుకుతున్నారు. కాకినాడ జిల్లాలో జరుగుతున్న 'మేమంతా సిద్ధం' బస్సు యాత్రలో దారిపొడవునా సీఎం వైఎస్ జగన్ కోసం జనం వేచి చూసి మరీ స్వాగతం పలికారు. సాయంత్రం కాకినాడ అచ్చంపేట జంక్షన్ లో 'మేమంతా సిద్ధం' బహిరంగ సభ జరగనుంది

దిక్కులు నాలుగే. కానీ 'తూర్పు' ఓ ప్రత్యేకత ఉంటుంది!
ప్రతి ఉదయం సూర్యుడు ఉదయించేది ఈ దిక్కునే మరి.
ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో 'తూర్పు' గోదావరి స్పెషాలిటీ ఏంటన్నది..
మనమిప్పుడు ప్రత్యేకంగా చెప్పుకోవాల్సిన అవసరం లేదు...
ఈ జిల్లాపై పట్టు అధికారానికి మెట్టు అని చరిత్ర ఇప్పటికే చాలాసార్లు చెప్పింది!
అలాంటి 'తూర్పు'లో జగనన్న 'మేమంత సిద్ధం' బస్సు యాత్ర కొత్త చరిత్రను లిఖిస్తోంది బస్సు యాత్ర ప్రత్యర్థుల గుండెల్లో రైళ్లు పరుగెత్తిస్తోంది అనడం ఏమాత్రం అతిశయోక్తి కాదు!
కాదూ కూడదు.. మాకు రుజువు కావాలంటున్నారా? చాలా సింపుల్...
సీఎం జగన్ బస్సు యాత్రను దగ్గరగా ఫాలో కండి..
అభిమానంతో ఉప్పొంగిపోతున్న ప్రజలను చూడండి.

ఇవ్వాళ రంగంపేటలో మొదలైన యాత్ర, పెద్దాపురం బైపాస్, సామర్లకోట బైపాస్ మీదుగా ఉందురు చేరుకుంటుంది. ఇక్కడ కొద్దిసేపు భోజన విరామం. అనంతరం ఉందురు క్రాస్, కాకినాడ బైపాస్ మీదుగా సాయంత్రం 3:30 గంటలకు కాకినాడ అచ్చంపేట జంక్షన్ వద్ద బహిరంగ సభలో పాల్గొని ప్రసంగిస్తారు. సభ అనంతరం పిఠాపురం బైపాస్, గొల్లప్రోలు బైపాస్ , కత్తిపూడి బైపాస్ , తుని బైపాస్ , పాయకరావుపేట బైపాస్ మీదుగా గొడిచర్లకు రాత్రి వరకు చేరుకుంటారు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి. సీఎంను కలవడానికి ప్రజలు పోటీ పడ్డారు.మధ్యాహ్నం ఒంటి గంటకు సామర్లకోట వద్ద పెద్దాపురం నియోజకవర్గంలోకి ప్రవేశించిన ముఖ్యమంత్రి వైయస్ జగన్ బస్సుయాత్రకు జనం ఆత్మీయ స్వాగతం పలికారు. సామర్లకోటలో మిట్టమధ్యాహ్నపు మండుటెండల్లోనూ అభిమానం ఏమాత్రం తగ్గలేదు. మేమంతా సిద్ధమంటూ ముఖ్యమంత్రి కోసం జనం బారులు తీరారు.పెద్దాపురం పాండవుల మెట్ట వద్ద 12:20గంటలకు బస్సు యాత్ర చేరుకుంది. స్థానికులకు అభివాదం చేసిన సీఎం జగన్.. కొద్దిసేపు వారిని కలిసారు. మధ్యాహ్నం 12.37గంటల నుంచి12.48 వరకు సామర్లకోట ఫ్లైఓవర్ పై బస్సు యాత్ర సాగింది. సామర్లకోట ఉన్డూరు క్రాస్ కు 12.48 గంటలకు చేరుకున్నారు సీఎం జగన్. సామర్లకోట అచ్చంపేట ఫ్లైఓవర్ బ్రిడ్జి వద్ద మహిళలు కోరడంతో ముఖ్యమంత్రి జగన్ బస్సును కొద్దిసేపు నిలిపివేశారు. కిందికి దిగి మహిళలతో కొద్దిసేపు మాట్లాడారు జగన్మోహన్ రెడ్డి. ప్రభుత్వ పథకాల గురించి అడిగి తెలుసుకున్నారు సీఎం జగన్.

# మా కులం వాళ్లను ఇప్పటికీ గుళ్లలోకి అనుమతించడంలేదు: ఖర్గే

న్యూఢిల్లీ: దేశంలో ఇప్పటికీ ఎస్సీలు వివక్షను ఎదుర్కొంటూనే ఉన్నారని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అన్నారు. షెడ్యూల్ కులం, షెడ్యూల్ ట్రయిబ్ అయినందుకు బిజెపి ప్రభుత్వం మాజీ రాష్ట్రపతి రామ్ నాథ్ కొవింద్, ప్రస్తుత రాష్ట్రపతి ద్రౌపది ముర్ములను అగౌరపరిచిందన్నారు. రామ మందిర శిలాప్రతిష్ఠాపన ఉత్సవానికి ద్రౌపది ముర్మును ఆహ్వానించలేదు. కొత్త పార్లమెంటు భవన ప్రారంభోత్సవానికి కూడా ఆమెను పిలువలేదు. కాగా కొత్త పార్లమెంటు భవన శంకు స్థాపనకు కూడా కొవింద్ ను అనుమతించలేదన్నారు." ఒకవేళ నేను అయోధ్య విగ్రహ ప్రాణ ప్రతిష్ఠాపన కార్యక్రమానికి వెళ్లి ఉంటే వారు సహించేవారా?" అని ప్రశ్నించారు. మోడీ తాము 400కు పైగా పార్లమెంటు సీట్లను సాధిస్తామని అనడం అంతా చెత్త. తాను మూడోసారి అధికారంలోకి వస్తానని కలలు కంటున్నారు. కానీ అది సాధ్యం కాదు. ఎందుకంటే ప్రజలు మార్పును కోరుకుంటున్నారని ఖర్గే స్పష్టం చేశారు. వారిని మరో గెలిపించే విషయంలో హెచ్చరికగా ఉండాలని ఆయన ప్రజలను కోరారు. వారు మరోసారి అధికారం చేజిక్కించుకుంటే రాజ్యాంగాన్నే మార్చేస్తారని అన్నారు. ఇప్పటికే వారీ విషయం గురించి మాట్లాడుతున్నారని అన్నారు.రామ మందిరంలోకి ఎవరైనా వెళ్లాలనుకుంటే ఎప్పుడైనా వెళ్లవచ్చు?మోడీ ఏమీ పూజారి కాదు. విగ్రహ ప్రతిష్ఠాపనలో మోడీ అగ్రత్వం ఎందుకు తీసుకున్నాడు? ?అదంతా రాజకీయ ఉద్దేశ్యంతో చేసిందే.



# నగరిలో మంత్రి ఆర్కే రోజా నామినేషన్ దాఖలు..

**హ్యాట్రిక్ విజయంపై ధీమా..**

నగరిలో వైసీపీ అభ్యర్థి ఆర్కే రోజా నామినేషన్ దాఖలు చేశారు. అంతకు ముందు నగరిలోని పుదుపేట వినాయక స్వామి ఆలయంలో ఆర్కే రోజా, సెల్వమణి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.అక్కడే నామినేషన్ పత్రాలపై సంతకాలు చేశారు. అనంతరం అక్కడి నుంచి నగరి ఆర్డీవో కార్యాలయం వరకు భారీ ప్రదర్శనగా వచ్చారు. నగరి క్లాక్ టవర్ వద్ద మంత్రి రోజాకు వైసీపీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి ర్యాలీలో పాల్గొన్నారు. తన కష్టాన్ని గుర్తించిన జగనన్న తనను చెల్లెలుగా భావించి అండగా నిలిచారని మంత్రి రోజా అన్నారు. తన సేవలకు గుర్తుగా మంత్రి పదవి ఇచ్చారన్నారు. మూడోసారి తనకు టికెట్ రాదని కొందరు ప్రచారం చేశారని.. అయితే జగన్ అండతో తాను నేడు నామినేషన్ వేస్తున్నట్లు చెప్పారు. తనకు నగరి ప్రజలు అండగా నిలిచారని కొనియాడారు. గత ఐదేళ్లలో సుమారు రూ.2 వేల కోట్ల పైగా సంక్షేమ, అభివృద్ధి పనులను నగరి నియోజకవర్గంలో చేపట్టినట్లు వివరించారు. ఈసారి తప్పకుండా హ్యాట్రిక్ విజయం సాధించి జగనన్నకు గిఫ్ట్‌గా ఇస్తానని ధీమా వ్యక్తంచేశారు. 10 వేల మెజారిటీతో గెలుస్తానని.. తన ఊపిరి ఉన్నంత వరకు ప్రజలకు అండగా ఉంటానన్నారు. నగరిలో వెన్నుపోటు రాజకీయాలు చేసే నాయకులకు మే 13 ప్రజలు తగిన బుద్ధి చెబుతారన్నారు. సిఎం జగన్ సహకారంతో నగరి నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానన్నారు.రోజాకు మద్దతుగా నామినేషన్ కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందన్న బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి.. వైసీపీలో రోజా ప్రముఖ లీడర్ అన్నారు. కష్ట కాలంలో వైసీపీలోని కొందరు అమ్ముడుపోయారని, అయితే కష్టంకాలంలో కూడా రోజా పార్టీకి, జగన్‌కు అండగా నిలిచారన్నారు. నగరిలో ఆర్కే రోజా భారీ మెజార్టీతో విజయం సాధించడం ఖాయం అన్నారు.వినాయక స్వామి ఆలయంలో నామినేషన్ పత్రాలపై సంతకాలు చేస్తున్న మంత్రి ఆర్కే రోజా..



# సంపాదకీయం

శనివారం 20-04-2024

## సవాళ్లుగా మారుతున్న వాతావరణ మార్పులు

వాతావరణ మార్పులతో ఇప్పటికే భూమి అట్టుడుకుతోంది. అకాల వర్షాలు, కరవు పరిస్థితులు అల్లాడిస్తున్నాయి. వాతావరణ మార్పులు ఇప్పుడు భూ ప్రపంచానికి అనేక సవాళ్లను విసురుతున్నాయి. ఇటు భూమి పైన, అటు సముద్రాలపైనా కూడా దీని ప్రభావం పడే అవకాశం ఉంది. ఈ మార్పులు వల్ల వాతావరణంలో వేడిమి పెరిగి ప్రకృతి వైపరీత్యాలు జరిగే ఆస్కారం ఉంది. గ్రీన్హౌస్ వాయువుల వల్ల సమయాభావం లేకుండా కాలక్రమం మారే పరిస్థితి తలెత్తవచ్చు.అటు హిమాలయ పర్వతాలు కూడా కరిగిపోతున్నాయంటే భూతాపం ఎంతగా పెరుగుతోందో అర్థం చేసుకోవచ్చు. హిమాలయాల కారణంగానే ఇండో గంగాటిక్ ఏర్పడ్డాయి. పంజాబ్, హరియాణా, ఢిల్లీ, ఉత్తరప్రదేశ్, బిహార్, ఝార్ఖండ్, వెస్ట్ బెంగాల్, అసోం రాష్ట్రాలు ఈ మైదానాల్లోనే ఉన్నాయి. అయితే...ఇప్పుడీ ప్రాంతాలన్నింటిపైనా వాతావరణ మార్పుల ప్రభావం పడుతోంది.ఐఐటీ కి చెందిన కొందరు సైంటిస్టులు ఈ హెచ్చరికలు చేశారు. ఇండస్, గంగా నదీ పరివాహక ప్రాంతాల్లో త్వరలోనే పరిస్థితులు దారుణంగా మారే ప్రమాదముందని చెబుతున్నారు. విపరీతమైన ఉష్ణోగ్రతలు ఇప్పటికే ఇబ్బంది పెడుతున్నాయని, ఇది పోనుపోను అతి పెద్ద సమస్యగా మారుతుందని అంటున్నారు. అనుకోని కరవు, వడగాలులు, ఉన్నట్టుండి భారీ వర్షాలు, విపరీతమైన ఉష్ణోగ్రతలు...ఇలా ఆ ప్రభావాలు కనిపిస్తాయని వాళ్ల అధ్యయనం చెబుతోంది. జనాభా పెరుగుదల, వాతావరణంలోకి కర్బన ఉద్గారాలు భారీ విడుదలవుతుండడం లాంటి పరిణామాలతో ఇది మరింత సంక్లిష్టంగా మారే అవకాశాలున్నాయి. క్రమంగా ఇండస్-గంగా నదీ మైదానాల్లోని ప్రాంతాలన్నీ హాట్స్పాట్లుగా మారొచ్చని హెచ్చరిస్తున్నారు సైంటిస్టులు. ఇప్పటికే ని హాట్స్పాట్గా గుర్తించారు. ప్రపంచంలోనే అత్యధిక జనాభాలో ఉన్న ఈ ప్రాంతంలో ఇలాంటి సవాళు ఎదురైతే కష్టమే అంటున్నారు. ఈ ప్రాంతాల్లో బియ్యం, గోధుమలు ఎక్కువగా పండుతాయి. వాతావరణ మార్పులు తీవ్రమైతే ఈ పంటల దిగుబడిపై ప్రభావం పడే ప్రమాదముంది. అయితే...ఈ సమస్యల్ని ఎదుర్కోడానికి ఎలాంటి చర్యలు తీసుకోవాలో కూడా సైంటిస్టులు కొన్ని సూచనలు చేస్తున్నారు. గ్రీన్ హౌస్ ఉద్గారాలు అనేవి సమస్త భూ మండలాన్ని నాశనం చేస్తాయి. ఎందుకంటే ఈ వాయువులు వాతావరణంలో వేడిని పెంచేసి వాతావరణ మార్పులను కారణమవుతున్నాయి. అందుకే ఈ మధ్యకాలంలో సాధారణం కన్నా ఎక్కువ ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి.ముఖ్యంగా వీటి దెబ్బకు దక్షిణాది రాష్ట్రాల్లో వేడిమి పెరిగి జంతుజీవాలు విలవిలలాడుతున్నాయి. అయితే ఈ వాతావరణంలో విపరీతమైన వేడికి గల కారణాలేంటి? అధిక ఉష్ణోగ్రతలతో వాతావరణంలో మార్పులు ఎలా ఉంటాయి? ఎల్నినో ప్రభావం ఎంతవరకు ఉండొచ్చు? వ్యవసాయ ఉత్పత్తిపై వాతావరణ మార్పుల ప్రభావం ఏ మేరకు ఉంటాయి? అనే అంశాలపై ప్రముఖ వాతావరణ శాస్త్రవేత్త, ముంబయి ఐఐటీ ప్రొఫెసర్ రఘు మాట్లాడారు. కాలాలకు అనుగుణంగా వాతావరణంలో వేడి పెరగడం సాధారణ ప్రక్రియే. మార్చి, ఏప్రిల్, మే మాసాలలో కొన్నిసార్లు జూన్లో అధిక ఉష్ణోగ్రతలు ఉంటాయి. వర్షాకాలం వాటిని చల్లబరుస్తుంది. కానీ సాధారణ కంటే వర్షాలు తక్కువగా కురిసినప్పుడు మాత్రం వాతావరణం వేడిగా ఉంటుంది. ఎడారి ప్రాంతాలు, వెచ్చటి వాతావరణం ఉండే సముద్రాలు, కొన్నిసార్లు స్థానిక పరిస్థితులతో వాటిల్లే మార్పుల ఫలితంగా అధిక ఉష్ణోగ్రతలకు అవకాశాలు ఉంటాయి. దేశంలో పలుచోట్ల ఇప్పుడు అలాంటి పరిస్థితుల్ని చూస్తున్నాం. 10 సంవత్సరాలకు ఓసారి జరిగే వాతావరణ మార్పులు కొన్నిసార్లు మూడు సంవత్సరాలకే వస్తున్నాయి.అధిక ఉష్ణోగ్రతలతో వాతావరణంలో మార్పులు ఎలా ఉంటాయి?: గ్రీన్హౌస్ వాయువులు పెరగడం కూడా వాతావరణ మార్పులకు దారితీస్తుంది. ఉష్ణోగ్రతలు పెరుగుతాయి. నీటి ఆవిరి అధికం అవుతుంది. వాతావరణంలో తేమ కూడా పెరుగుతుంది. గాలులు సైతం అధిక ఉష్ణోగ్రతలకు కారణం అవుతాయి. మధ్య తూర్పు దేశాల్లో వాతావరణం వేడిగా ఉంటుంది. దాంతో అరేబియా సముద్రం వెచ్చగా ఉంటుంది. ఆ కారణాలతో మనదేశంలోని చాలా ప్రాంతాల్లో వేడి పెరుగుతోంది. అటవీ ప్రాంతాల్లో చెట్లు నరికివేస్తుండటం కూడా ఉష్ణోగ్రతలు పెరగడానికి కారణమే. చెట్లను కాపాడుకోవాలి. పెద్ద సంఖ్యలో మొక్కలను నాటాలిదానివల్లే దేశంలో చాలా ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. హిందూ మహాసముద్రంలో ఇది వేడిని పెంచుతుంది. ఎల్ నినోతో వడగాలులకూ అవకాశం ఉంది. ఈ అంశంపై పూర్తిస్థాయిలో దృష్టి సారించాలి. అధిక ఉష్ణోగ్రతలు, వడగాలుల వంటి వాటిపై యంత్రాంగం ముందస్తు హెచ్చరికలు జారీ చేయాలి. విస్తృత ప్రచారమూ అవసరం. పాఠశాలలు, ఆసుపత్రులు, పంచాయతీలకు ముందే సమాచారం ఇవ్వాలి.సీజన్ల వారీగా వచ్చే వాతావరణ మార్పులు, వడగాలుల హెచ్చరికల గురించి ప్రజలకు అవగాహన కలిగించాలి. వాటిని తెలుసుకొని ప్రజలు చాలా అప్రమత్తంగా ఉండాలి. అధిక ఉష్ణోగ్రతలు, వడగాలుల హెచ్చరికల సమయంలో వృద్ధులను, పిల్లలను బయటకు వెళ్లకుండా చూసుకోవాలి. బహిరంగ ప్రదేశాల్లో పనిచేసేవారు తీవ్ర ఎండల ప్రభావానికి గురికాకుండా జాగ్రత్తపడాలి. వడగాలుల ప్రభావానికి గురైతే ఆసుపత్రికి సకాలంలో చేర్చడం చాలా ముఖ్యం. అందుకు తగిన ఏర్పాట్లు అవసరం. అధిక వర్షాలు లేదంటే వర్షాభావ పరిస్థితులతో పంటల నష్టం జరుగుతుంది. అయితే వానాకాలంలో కురిసే వర్షం నీటిని నిల్వ చేసుకోవాలి. తద్వారా వర్షాభావ పరిస్థితులు వచ్చినా ఇబ్బంది లేకుండా నీటిని వాడుకోవచ్చని" ప్రొఫెసర్ రఘు ముర్తుగుద్దె చెప్పారు.ఉష్ణోగ్రతలు, కరవులనూ తట్టుకుని నిలబడగలిగే విత్తనాలనే చల్లడం, వరదల్ని తట్టుకునేలా డ్యామ్లు నిర్మించడం, వర్షాకాలంలో ఆ నీటికి పెద్ద ఎత్తున నిల్వ చేసుకోవడం లాంటివి చేయాలని సూచిస్తున్నారు. గ్లోబల్ వార్మింగ్ పెరుగుతున్న ఈ సమయంలో ఇలాంటి చర్యలు తప్పనిసరిగా తీసుకోవాలని స్పష్టం చేస్తున్నారు.

# పొలిటికల్ కాంట్రావర్సీతో ఎచ్చెర్ల

శ్రీకాకుళం, ఏప్రిల్ 19 పొలిటికల్ ట్విస్టులకు కేరాఫ్ ఎచ్చెర్ల నియోజకవర్గం. పొలిటికల్ కాంట్రవర్సీకి లోటు లేదక్కడ. అధికార, ప్రతిపక్షాల్లో గ్రూపులతో నిత్యం హాట్ హాట్ పాలిటిక్స్ నడిచే ఎచ్చెర్లలో రెండు పార్టీలూ ఊహించలేని ట్విస్టులతో రాజకీయాన్ని మలుపు తిప్పేశాయి. తాము ఒకటి తలస్తే అధినేతలు మరోలా నిర్ణయాలు తీసుకోవడంతో రెండు ప్రధాన పార్టీల్లో కేడర్ గప్ చుప్ అయిపోయారు. ఇంతకీ ఎచ్చెర్లలో ఏం జరిగింది? శ్రీకాకుళం జిల్లాకు ఆర్థికంగా ఆయువు పట్టు లాంటి ఆ నియోజకవర్గంలో రాజకీయం ఎలా ఉంది?శ్రీకాకుళం జిల్లాకు గేట్ వేగా చెప్పే ఎచ్చెర్ల నియోజకవర్గం పొలిటికల్గా చాలా ఇంట్రస్టింగ్గా మారుతోంది. పరిశ్రమలు, విద్యా కేంద్రాలు ఉన్న ఎచ్చెర్లలో ఒకవైపు సుదీర్ఘ సముద్ర తీరం.. మరోవైపు పొడవైన జాతీయ రహదారితో జిల్లాలో ఆర్థిక కేంద్రంగా మారింది. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ యూనివర్సిటీ, రాజీవ్ గాంధీ ట్రిపుల్ ఐటీతోపాటు ఇంజనీరింగ్ కళాశాలలు ఉన్న ఎచ్చెర్ల నియోజకవర్గం జిల్లా కేంద్రం శ్రీకాకుళం పక్కనే ఉంటుంది. అంతేకాకుండా నియోజకవర్గం పరిధిలోని రణస్థలం పారిశ్రామిక వాడలో ఎన్నో ఫార్మా పరిశ్రమల వల్ల ఉపాధి కోసం ఇతర ప్రాంతాల వారు వచ్చి స్థిరపడ్డారు. ఒకవైపు ప్రకృతి వనరులు, మరోవైపు విద్యా, వ్యాపార సంస్థలు, పరిశ్రమలు ఉన్న ఎచ్చెర్ల నియోజకవర్గానికి రాజకీయంగా ఎంతో ప్రాధాన్యం ఉండటంతో పట్టుకోసం ప్రధాన పార్టీలు శతవిధాల ప్రయత్నిస్తుంటాయి. 1967లో ఏర్పడిన ఎచ్చెర్ల నియోజకవర్గం టీడీపీకి కంచుకోట. 1983 నుంచి 1999 వరకు జరిగిన ఐదు ఎన్నికల్లో ఎచ్చెర్ల ఎమ్మెల్యేగా వరుస విజయాలు సాధించారు సీనియర్ మహిళా నేత ప్రతిభా భారతి. మంత్రిగా, అసెంబ్లీ స్పీకర్గా సుదీర్ఘ రాజకీయ అనుభవం గడించిన ప్రతిభా భారతి 2004లో ఓడిపోయారు. ఆ ఎన్నికల్లో ఎచ్చెర్ల నుంచి కోండ్రు మురళీమోహన్ గెలుపొందారు. అంతవరకు ఎస్సీ రిజర్వు నియోజకవర్గంగా ఉన్న ఎచ్చెర్ల 2009లో జనరల్గా మారింది. దీంతో 2004లో ఎమ్మెల్యేగా గెలిచిన కోండ్రు మురళీమోహన్? రాజాం నియోజకవర్గానికి మారారు. ఇక 2009లో కాంగ్రెస్ గెలవగా, 2014లో టీడీపీ, 2019లో వైసీపీ గెలిచాయి. ఇప్పుడు సిట్టింగ్ ఎమ్మెల్యే గొర్లె కిరణ్కుమార్ మరోసారి వైసీపీ అభ్యర్థిగా పోటీ చేస్తుండగా, ఆయన ప్రత్యర్థిగా బీజేపీ నుంచి నడికుదిటి ఈశ్వరరావు పోటీ పడుతున్నారు.ఎచ్చెర్ల నియోజకవర్గంలో ఎచ్చెర్ల, రణస్థలం, లావేరు, జి.సిగడాం మండలాలు ఉన్నాయి. మొత్తం 2 లక్షల 42 వేల 918 ఓట్లు ఉన్నాయి. నియోజకవర్గంలో తూర్పుకాపు సామాజిక వర్గం ఓటర్లు మొదటి స్థానంలో ఉండగా రెడ్డిక, కళింగ, మత్స్యకారుల సామాజిక వర్గాలు తరువాతి స్థానాల్లో ఉన్నాయి.గత రెండు ఎన్నికల్లో వైసీపీ, టీడీపీ మధ్య విజయం దోబూచలాడగా, ఈసారి టీడీపీ తప్పుకుని బీజేపీకి ఈ నియోజకవర్గం కేటాయించడంతో ఉత్కంఠ రేపుతోంది.వాస్తవానికి ఈ నియోజకవర్గంలో ప్రధాన పార్టీలైన వైసీపీ, టీడీపీల్లో నిన్నమొన్నటి వరకు గ్రూప్వార్ తీవ్ర స్థాయిలో ఉండేది. సిట్టింగ్ ఎమ్మెల్యే కిరణ్కుమార్కి వ్యతిరేకంగా ద్వితీయశ్రేణి క్యాడర్ అంతా రోడ్డెక్కి ఆందోళనలు చేసిన సందర్భాలు ఉన్నాయి. అదే సమయంలో టీడీపీలోనూ సీనియర్ నేత కళా వెంకటరావు, ప్రస్తుత విజయనగరం ఎంపీ అభ్యర్థి కలిశెట్టి అప్పలనాయుడు వర్గాల మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమనేది. అయినే అనూహ్యంగా ఇప్పుడు రెండు పార్టీల్లోనూ అసమ్మతులు, అసంతృప్తులు టీ కప్పులో తుఫాన్లా చల్లారిపోయాయి. ఎన్నికల్లో ఎవరు ఎలాంటి పాత్ర పోషిస్తారోగాని.. ప్రస్తుతానికి అయితే ఇరుపార్టీల్లో తిరుగుబాటుదారులు శాంతించినట్లే కనిపిస్తున్నారు.గత ఎన్నికల్లో వైసీపీ తొలిసారి గెలిచిన ఎచ్చెర్ల నియోజకవర్గంలో.. ఎమ్మెల్యే కిరణ్కుమార్ తొలుత తీవ్ర వ్యతిరేకత ఎదుర్కొన్నారు. తొలి నుంచి పార్టీని నమ్ముకున్న వారికి ఎమ్మెల్యే ప్రాధాన్యం ఇవ్వడం లేదని నియోజకవర్గంలోని దాదాపు అన్ని మండలాల్లోనూ ద్వితీయ శ్రేణి నేతలు, చాలామంది ఎంపీటీసీలు, సర్పంచ్లు బహిరంగ విమర్శలు చేసేవారు. ఎమ్మెల్యే కూడా వారిని శాంతపరిచేందుకు ఎన్ని విధాల ప్రయత్నించినా.. ఎవరూ వెనక్కి తగ్గేవారు కాదు. మంత్రి బొత్సకు ప్రధాన అనుచరుడైన ఎమ్మెల్యే కిరణ్కుమార్ అధిష్టానం అండదండలతో మరోమారు టికెట్ తెచ్చుకున్నారు. ఐతే ఇటీవల వైసీపీలో కీలక నేత అయిన ఎచ్చెర్ల మండలానికి చెందిన జరుగుళ్ల శంకర్పై హత్యాయత్నం జరగడం, ఈ కేసులో నిందితుడిగా ఎచ్చెర్ల ఎంపీపీ మొదలవలస చిరంజీవి అరెస్టు కావడం.. ఎమ్మెల్యేకు మైనస్గా మారిందని చెబుతున్నారు.పార్టీలో చాలా మంది నేతలు వ్యతిరేకిస్తున్నా? అవన్నీ చిన్నచిన్న సమస్యలని? ప్రతి పార్టీలో అలాంటి సమస్యలు ఉంటూనే ఉంటాయని లైట్గా తీసుకుంటున్నారు ఎమ్మెల్యే.సీఎం జగన్ అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలతో తనదే గెలపని? తన విజయాన్ని ఆపడానికి ఎన్ని పార్టీలు కూటమి కట్టినా ఉపయోగం లేదని ధీమా వ్యక్తం చేస్తున్నారు ఎమ్మెల్యే.గ్రూపులు, ఎమ్మెల్యేపై తిరుగుబాట్లతో వైసీపీ సతమతమవుతుండగా, టీడీపీలోనూ ఇదే పరిస్థితి ఉండటం?. టికెట్ కోసం పోటీ పడుతున్న ఇద్దరు నేతలకు సర్దిచెప్పలేని పరిస్థితుల్లో ఎచ్చెర్లను బీజేపీకి వదిలేసింది టీడీపీ. వాస్తవానికి ఈ నియోజకవర్గం నుంచి సీనియర్ నేత కళా వెంకటరావుతోపాటు టీడీపీ శిక్షణ శిబిరాల కోఆర్డినేటర్ కలిశెట్టి అప్పలనాయుడు పోటీ చేయాలని భావించారు. సీనియర్ నేత కళా వెంకటరావు 2014లో ఎచ్చెర్ల నుంచి గెలిచి రాష్ట్ర మంత్రిగా పనిచేశారు. 2019లో మరోమారు పోటీ చేసి ఓడిపోయారు. ఐతే ఈ ఎన్నికల్లో తనకు అవకాశం ఇవ్వాలంటే కలిశెట్టి పార్టీపై తీవ్రస్థాయిలో ఒత్తిడి తెచ్చారు.2019 నుంచి నిరంతరం పార్టీ కార్యక్రమాలు చేపట్టారు. దీంతో జిల్లా పార్టీ ఆయనను సస్పెండ్ చేసినా.. రాష్ట్ర పార్టీ అధ్యక్షులు అచ్చెన్నాయుడు, యువనేత లోకేశ్ అండదండలతో యథేచ్ఛగా నియోజకవర్గంలో పసుపు జెండా పట్టుకునే ప్రచారం చేసేవారు. ఇలా ఇద్దరూ పార్టీపై ఒత్తిడి చేయడం.. ఎవరికి టికెట్ కాదంటే ఏమవుతుందో అనే టెన్షన్తో ఎచ్చెర్ల నియోజకవర్గాన్ని బీజేపీకి కేటాయించింది టీడీపీ. అంతేకాకుండా టీడీపీ టికెట్ కోసం కొట్లాడిన కళావెంకటరావుకు పక్కనే ఉన్న చీపురుపల్లి అసెంబ్లీ టికెట్, కలిశెట్టి అప్పలనాయుడికి విజయనగరం పార్లమెంట్ టికెట్ ఇచ్చింది. మరోవైపు కళా శిష్యుడైన నడికుదిటి ఈశ్వరరావును బీజేపీ అభ్యర్థిగా తెరపైకి తెచ్చింది. దీంతో రెండు వర్గాల వారు ఇప్పుడు బీజేపీ జెండాను పట్టుకుని కూటమి అభ్యర్థిని గెలిపించాల్సిన పరిస్థితి తలెత్తిందిఇక బీజేపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న నడికుదిటి ఈశ్వరరావు 2019 వరకు టీడీపీలోనే ఉండేవారు. వృత్తిరీత్యా కాంట్రాక్టర్ అయిన ఈశ్వరరావు 2013లో జరిగిన పంచాయితీ ఎన్నికల్లో తన స్వగ్రామం బంటుపల్లి సర్పంచ్గా తన తల్లిని గెలిపించుకున్నారు. అంతవరకు రాజకీయాలతో ఈశ్వరరావు? తల్లిని సర్పంచ్ చేశాక? రణస్థలం మండలంలో రాజకీయంగా క్రియాశీలంగా తిరిగేవారు. ఆ క్రమంలోనే టీడీపీ నేత కళావెంకటరావుకు దగ్గరై 2014లో ఆయన విజయానికి కృషి చేశారు. 2019 తర్వాత బీజేపీలో చేరి అనూహ్యంగా ఈ ఎన్నికల్లో టికెట్ కైవసం చేసుకున్నారు.కమ్మ సామాజికవర్గానికి చెందిన ఈశ్వరరావు? బీసీలు ఎక్కువగా ఉండే నియోజకవర్గంలో పోటీ చేస్తుండటం ఆసక్తికరంగా మారింది. ఐతే తమ ప్రాంతంలో కులం అనేది ఎవరూ చూడరని? సేవ చేస్తామా? లేదా? అన్నదే ప్రాతిపదికగా ఉంటుందని ధీమా వ్యక్తం చేస్తున్నారు బీజేపీ అభ్యర్థి ఈశ్వరరావు. తనను గెలిపిస్తే ఈ ప్రాంతంలో ఉండే పరిశ్రమల్లో స్థానికులకే ఉద్యోగాలు దక్కేలా చూస్తానంటున్నారు.మొత్తానికి టీడీపీలో విభేదాలు బీజేపీ అభ్యర్థికి కలిసివచ్చే పరిస్థితి కనిపిస్తోంది. ఎచ్చెర్ల టికెట్ కోసం ప్రయత్నించిన ఇద్దరు నేతలకు అధిష్టానం న్యాయం చేయడంతో ఎచ్చెర్లలో బీజేపీ వెంట నడవాల్సిన పరిస్థితి ఏర్పడింది. మరోవైపు తాము ఎంత వ్యతిరేకించినా అధిష్టానం ఎమ్మెల్యే కిరణ్కుమార్కే రెండోసారి టికెట్ ఇవ్వడంతో వైసీపీ నేతలు సైలెంట్ అయిపోయారు. దీంతో నియోజకవర్గంలో రాజకీయాలు ఎలాంటి మలుపులు తిరుగుతాయనే ఉత్కంఠ రానురాను ఎక్కువవుతోంది.

# పాలకొల్లు నియోజకవర్గానికి ఎవరిది

ఏలూరు, ఏప్రిల్ 19 ఏపీలో వీఐపీ నియోజకవర్గం పాలకొల్లు. మెగాస్టార్ చిరంజీవి, దర్శకరత్న దాసరి నారాయణరావు ఇక్కడి వారే.. రాష్ట్రంలో ప్రధాన సామాజిక వర్గమైన కాపులకు పాలకొల్లు కేరాఫ్ అడ్రస్.. జనసేనాని పవన్ కల్యాణ్కు గట్టి పట్టున్న ప్రాంతం. కాపుల ఖిల్లాగా చెప్పే పాలకొల్లులో ఈ సారి పోటీ ఎలా ఉండబోతోందనేది అందరిలోనూ ఆసక్తిరేపుతోంది. రెండు ఎన్నికల్లోనూ వరుసగా గెలిచిన టీడీఎల్పీ ఉప నేత నిమ్మల రామానాయుడు పోటీ చేస్తున్న ఈ నియోజకవర్గంలో ప్రస్తుతం రాజకీయం దుమ్మురేపుతోంది. రెండు సార్లు గెలిచిన జోష్లో రామానాయుడు, ఈ సారి ఆయనకు ఎలాగైనా చెక్ చెప్పాలనే ఉద్దేశంతో వైసీపీ పావులు కదుపుతోంది. రామానాయుడిని కట్టడి చేయాలనే ఉద్దేశంతో బీసీల్లో బలమైన సామాజికవర్గమైన శెట్టిబలిజ కులానికి చెందిన గుడాల గోపికి టికెట్ ఇచ్చింది వైసీపీ.విస్తారమైన కొబ్బరి తోటలు, ఆక్వా సాగుతో ప్రపంచవ్యాప్తంగా పాలకొల్లు ఫేమస్. అంతేకాదు ఇదే ప్రాంతానికి చెందిన మెగాస్టార్ చిరంజీవి, దాసరి నారాయణరావు, అల్లు రామలింగయ్య, కోడి రామకృష్ణ, చలం, పినిశెట్టి రవిరాజా, రేలంగి నరసింహారావు, బన్నీ వాసు, అడ్డాల చంటి ఇలా ఎందరో ప్రముఖులు సినీ రంగంలో రాణించారు. ఇంకా రాణిస్తున్నారు.చిరంజీవి, దాసరి రాజ్యసభ సభ్యులుగా, కేంద్ర మంత్రులుగా పనిచేశారు. కళారంగంలో రాణిస్తున్న ప్రముఖులపై ఎంతో గౌరవభావం చూపిన ఇక్కడి ఓటర్లు? రాజకీయాల వరకు వేరేగా ఆలోచించడం విశేషం. 2009లో ప్రజారాజ్యం పార్టీ స్థాపించిన చిరంజీవికి స్వస్థలం పాలకొల్లులో చేదు ఫలితమే ఎదురైంది. స్వయంగా చిరంజీవి పోటీ చేసిన? స్థానికంగా అందుబాటులో ఉండే నాయకులను ఎన్నుకోడానికి ప్రాధాన్యం ఇచ్చిన పాలకొల్లు ఓటర్లు తమ రూటే సెపరేటు అన్నట్లు తీర్పు నిచ్చారు.ఇక గత ఎన్నికల్లో సైతం రాష్ట్రవ్యాప్తంగా ఫ్యాన్ సునామితో టీడీపీ కొట్టుకుపోగా, పాలకొల్లులో మాత్రం వైసీపీ హవాను తట్టుకుని నిలబడ్డారు స్థానిక ఎమ్మెల్యే రామానాయడు. గత ఐదేళ్లుగా ప్రజల మధ్యే ఉంటూ సేవ చేస్తున్న ఎమ్మెల్యే మూడోసారి గెలుపుపై గురిపెట్టారు. ఇక నియోజకవర్గంలో కాపు సామాజికవర్గం ఓట్లు ఎక్కువ కావడంతో ఏ పార్టీ అయినా కాపులకే ప్రాధాన్యం ఇస్తుంటుంది.కానీ, అధికార వైసీపీ మాత్రం వ్యూహం మార్చి బీసీలకు చాన్స్ ఇచ్చింది. నియోజకవర్గంలో మొత్తం లక్షా 90 వేల ఓట్లు ఉండగా, ఇందులో కాపు సామాజికవర్గం ఓట్లు 52 వేలు ఉండగా, బీసీ ఉప కులాలు ఓట్లన్నీ కలిపితే దాదాపు 80 వేల వరకు ఉంటాయి. దీంతో వైసీపీ బీసీలపై ఫోకస్ పెంచింది.ఒకవైపు టీడీపీ నేత, సిట్టింగ్ ఎమ్మెల్యే రామానాయుడు, మరోవైపు బీసీ నేత, వైసీపీ అభ్యర్థి గుడాల గోపి మధ్య పోరు ఆసక్తికరంగా మారింది. ఎలాగైనా రామానాయుడిని కట్టడి చేయాలనే ఉద్దేశంతో అధికార పార్టీ అభ్యర్థిని ఎంపిక చేయడంలో వ్యూహాత్మకంగా అడుగులు వేసింది. ఇన్చార్జిగా ఉన్న ఎమ్మెల్సీ కౌరు శ్రీనివాస్ను కాదని, ఎవరూ ఊహించిన రీతిలో గుడాల శ్రీహరిరావు అలియాస్ గోపికి టికెట్ ఇచ్చింది. టికెట్ ప్రకటన తర్వాత అధికార పార్టీ కేడర్ అండతో ప్రచార కార్యక్రమంలో దూసుకుపోతున్నారు గోపి. ఎమ్మెల్యే రామానాయుడికి ప్రత్యర్థులుగా పోటీ చేసిన గుణ్ణం నాగబాబు, మేకా శేషుబాబులు పార్టీ అభ్యర్థి విజయం కోసం పనిచేయాలని పార్టీ ఆదేశించింది. అదేసమయంలో ఆ ఇద్దరికి పదవులు ఇస్తామని హామీ ఇచ్చింది. శేషుబాబుకు టీటీడీ సభ్యత్వం, నాగబాబుకు మున్సిపల్ చైర్మన్ పదవులు ఆశచూపినట్లు చెబుతున్నారు. దీంతో ఈ ఇద్దరూ పార్టీ అభ్యర్థి గోపికి సహకరిస్తారని అధిష్టానం భావిస్తోంది. కానీ, ప్రస్తుతానికి వారెవరూ ప్రచారంలో కనిపించడం లేదు. కానీ, అందరినీ కలుపుకుని వెళ్తానని, ఎన్నికల్లో విజయం తనదేనంటూ ధీమా వ్యక్తం చేస్తున్నారు గోపి.అనూహ్యంగా టికెట్ దక్కించుకున్న గోపి?. ఎమ్మెల్యే రామానాయుడికి గట్టిపోటీ ఇస్తున్నారు. ఐతే కూటమితో తమ బలం మరింత పెరిగిందని? ఈ సారి కూడా తనదే విజయం అంటూ ధీమా కనబరుస్తున్నారు ఎమ్మెల్యే రామానాయుడు. టీడీపీ అధిష్టానం తనపై ఉంచిన నమ్మకాన్ని ఒమ్ము చేయనంటున్నారు. ఇంటింటికీ తిరుగుతూ ప్రచారంలో దూసుకుపోతున్న రామానాయుడు టీడీపీ అధికారంలోకి వస్తేనే రాష్ట్రం, పాలకొల్లు నియోజకవర్గం అభివృద్ధి చెందుతాయంటున్నారు.మొత్తానికి పాలకొల్లులో రెండు పార్టీలు నువ్వా-నేనా అన్నట్లు తలపడుతున్నాయి. ముఖ్యంగా అధికార పార్టీలో సమన్వయం సాధిస్తే సానుకూల ఫలితాలు సాధించే వీలుందనే విశ్లేషిస్తున్నారు పరిశీలకులు. ఎమ్మెల్సీ కౌరు శ్రీనివాస్ అంటీ ముట్టనట్టు ఉండటం, మిగిలిన ప్రధాన నేతలు కూడా ప్రచారానికి దూరంగా ఉండటం వల్ల రాంగ్ సిగ్నల్స్ వెళ్తాయని హెచ్చరిస్తున్నారు.ఇక తెలుగుదేశం పార్టీ కూడా ప్రభుత్వ సంక్షేమ పథకాలను తట్టుకుని నిలబడటం అంత ఈజీ కాదంటున్నారు పరిశీలకులు. ఏదిఏమైనా పాలకొల్లు రాజకీయం హీట్ పుట్టిస్తోంది. వరుసగా మూడోసారి గెలిచి రామానాయుడు హ్యాట్రిక్ సాధిస్తారా? లేక వైసీపీ సంచలన విజయం నమోదు చేస్తుందా? అనేది ఉత్కంఠ రేపుతోంది.

# సంక్షేమ పథకాలు ముంచుతాయా...తేలుస్తాయా

నెల్లూరు, ఏప్రిల్ 19 గత ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి ఎదురైన పరిణామాలే.. ఇప్పుడు వైసీపీకి దాపురించాయి. కేంద్రంలోని బిజెపి టిడిపి తో చేతులు కలిపింది. తెలంగాణలో తనకు వ్యతిరేకమైన కాంగ్రెస్ సర్కారు ఉంది. సొంత కుటుంబంలోనే వ్యతిరేకులు ఎక్కువయ్యారు.విపక్షాలన్నీ ఏకమయ్యాయి. ఇన్ని పరిణామాల నడుమ జగన్ ఇబ్బందికర పరిస్థితులు ఎదుర్కొంటున్నారు. దాదాపు ఒంటరి అయ్యారు. గత ఎన్నికలకు ముందు కూడా చంద్రబాబు సేమ్ ఇదే పరిస్థితిని ఎదుర్కొన్నారు. చంద్రబాబు రెక్కలు విరిచి మరి జగన్ ప్రయోజనాల కోసం కేంద్ర పెద్దలతో పాటు కెసిఆర్ పాటుపడ్డారు. కానీ ఈసారి ఒక్క అంశం కూడా జగన్కు కలిసి రావడం లేదు. అందుకే ఆయన కేవలం సంక్షేమ పథకాలపైనే ఆధారపడుతున్నారు. సంక్షేమం పొందిన ప్రతి కుటుంబం తనకు అండగా ఉంటుందని భావిస్తున్నారు. అయితే ఈ క్రమంలో కొన్ని తప్పటడుగులు వేస్తున్నారు. ఎన్నికలకు ముందు తెలుగుదేశం పార్టీకి వ్యతిరేకంగా చాలా సర్వేలు వచ్చాయి. వైసిపి భారీ విక్టరీ సాధిస్తుందని అంచనాలు వెల్లడించాయి. కానీ తెలుగుదేశం పార్టీ లైట్ తీసుకుంది. అవన్నీ పెయిడ్ సర్వేలని కొట్టి పారేసింది. లోటు బడ్జెట్ తో ఉన్న రాష్ట్రాన్ని అద్భుతంగా పాలించామని.. మంచి సంక్షేమాన్ని అందించామని.. రాష్ట్రాన్ని అన్ని విధాల అభివృద్ధి చేశామని చంద్రబాబు భావించారు. రాజధాని, పోలవరం, విద్యుత్ విషయాల్లో ప్రజలను మెప్పించామని సంతృప్తి పడ్డారు. తామే కొన్ని రకాల సర్వేలు చేపట్టి అనుకూల ప్రకటనలు ఇప్పించుకున్నారు. కానీ ఫలితాలు వచ్చాక తేలింది తన అభిప్రాయం తప్పు అని. తమకంటే ముందు వైసీపీ విష ప్రచారానికి దిగిందని గుర్తించారు. ఇప్పుడు కూడా వైసీపీ చేస్తున్న తప్పిదం అదే.గత ఐదు సంవత్సరాలుగా సంక్షేమ పథకాలను రాజకీయాలకు అతీతంగా అమలు చేశామని.. నేరుగా ప్రజల అకౌంట్లో డబ్బులు వేశామని.. అందుకే అంత తమకే ఓట్లు వేస్తారని వైసీపీ నేతలు ఆశపడుతున్నారు. జాతీయ సర్వేలను తప్పుపడుతున్నారు. కూటమికి అనుకూలంగా వచ్చే సర్వేలను ఫేక్ గా తేల్చుతున్నారు. వాస్తవానికి సర్వే సంస్థలను వైసీపీయే కొనుగోలు చేస్తోందని.. ఆ పార్టీకే అటువంటి ఆలోచన, ఆర్థిక పరిస్థితి ఉందన్నది సగటు ప్రజల్లో ఉన్న అభిప్రాయం. అయితే ప్రభుత్వంపై విపరీతమైన వ్యతిరేకత ఉందని తెలిసి కూడా వైసిపి అనుకూల సర్వే సంస్థలు.. ఏకపక్షంగా ఫలితాలను కట్టబెడుతున్నాయి. ఇక్కడే అనుమానాలకు బలం చేకూరుతోంది. అనుకూలంగా వస్తే ఒకలా..ప్రతికూలంగా వస్తే వైసీపీ వ్యవహరిస్తుండడం కూడా ప్రజల్లోకి బలంగా వెళుతోంది. అంతిమంగా అది వైసీపీకి నష్టం చేకూరుస్తుంది.

## మద్య నిషేధం పై నోరు విప్పని జగన్

రాజమండ్రి, ఏప్రిల్ 19 జగన్ చేసింది చెబుతారు.. చెప్పింది చేస్తారు'? తమ అధినేత గురించి వైసిపి నేతలు చెప్పుకునే మాట ఇది. కానీ గత ఎన్నికల్లో ప్రజలకు చాలా హామీలు ఇచ్చారని.. వాటిని అమలు చేయలేకపోయారని ఒప్పుకునేందుకు మాత్రం ఇష్టపడరు. పచ్చని కాపురాల్లో మద్యం చిచ్చు పెడుతోంది. మానవ సంబంధాలు మంట కలిసిపోతున్నాయి. అందుకే తాను అధికారంలోకి వచ్చిన మరుక్షణం మద్య నిషేధం చేస్తామని జగన్ విపక్షనేతగా హామీ ఇచ్చారు. కానీ గత ఐదేళ్లుగా మద్య నిషేధం మాట అటు ఉంచితే.. చిత్ర విచిత్రమైన మద్యం పాలసీలను ప్రవేశపెట్టి.. మద్యం ధరను పెంచి.. నాసిరకం బ్రాండ్లు అమ్మించి.. ప్రజారోగ్యంతో చెలగాటం ఆడి..ప్రజల విలువైన ప్రాణాలు కోల్పోవడానికి కారణమయ్యారు. ఇప్పుడు ఆ మద్య నిషేధం మాటనే మరిచిపోయారు. ఎన్నికల్లో కూడా అదే రకమైన హామీలు ఇచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు.వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత సారీ చెప్పారు. ఇప్పటికిప్పుడు మద్య నిషేధం అమలు చేయలేనని చేతులెత్తేశారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగాలేదని.. ఏటా 25 శాతం షాపులను తగ్గించి.. నాలుగు సంవత్సరాల్లో సంపూర్ణ మద్య నిషేధం దిశగా అడుగులు వేస్తానని ప్రకటించారు. నాసిరకం మద్యంతోపాటు ధరలను పెంచితే మందుబాబులు అటువైపు రావడం మానేస్తారని ఏవేవో కల్లబొల్లి మాటలు చెప్పారు. కానీ ఏటా 25 శాతం షాపుల తగ్గింపు మాటను పక్కన పెట్టారు. పర్యాటకం మాటున బార్లు ఏర్పాటు చేశారు. మరిన్ని అవుట్లెట్ దుకాణాలను నెలకొల్పారు. పచ్చి పచ్చిగా చెప్పాలంటే.. ప్రతి గ్రామానికి మద్యాన్ని అందుబాటులోకి తెచ్చారు.వైసిపి మద్యం పాలసీ ఆ పార్టీ నేతలకు కాసులు కురిపించింది. అప్పటి వరకు ఉన్న ప్రైవేటు మద్యం పాలసీని జగన్ రద్దు చేశారు. ప్రభుత్వమే నేరుగా దుకాణాలను నడిపేందుకు నిర్ణయించారు. దేశంలో ఎక్కడా లేని బ్రాండ్లను అందుబాటులోకి తెచ్చారు. ఆ బ్రాండ్లన్నీ వైసిపి బడానేతలవి కాగా.. షాపుల నిర్వహణ, వాటికి అద్దె నిర్ణయం, సిబ్బంది నియామకం వంటి వాటితో మరికొందరు చోటా నేతలు లబ్ది పొందారు. ఇక దొంగ సారా, మద్యం తయారుచేసి కింది స్థాయి నేతలు బాగుపడ్డారు. బాగుపడని వారి జాబితాలో ప్రజలే ఉన్నారు. అత్యధిక ధర చెల్లించి, నాసిరకం మద్యం తాగి, ఎన్ని రకాల రుగ్మతలు తెచ్చుకోవాలో.. అన్నీ తెచ్చుకున్నారు. వేలాదిమంది నకిలీ మద్యం తాగి చనిపోయారు. కానీ అవన్నీ అనారోగ్య జాబితాలోకి వెళ్లిపోయాయి. ఇప్పుడు అదే జగన్ మరోసారి ఓట్లు అడగడానికి ప్రజల మధ్యకు వస్తున్నారు. మద్య నిషేధం గురించి ఆయన ఒక్క మాట కూడా చెప్పడం లేదు. ప్రజలకు పంచడం ద్వారా రాజకీయాలు చేస్తున్న ఆయన.. తాను ఒక హామీ ఇచ్చాను అన్న విషయం పూర్తిగా మరిచిపోయారు.

## బొండా ఉమా చుట్టూ రాయి...రాజకీయం

విజయవాడ, ఏప్రిల్ 19 ఏపీలో ఇప్పుడు రాళ్ల రాజకీయం నడుస్తోంది. సీఎం జగన్ పై గులకరాయితో దాడి జరిగిన తర్వాత.. ఇదో రాజకీయ అంశంగా మారిపోయింది. అధికార విపక్షాల మధ్య పెద్ద ఫైట్ నడుస్తోంది. అయితే ఈ గులకరాయి దాడి అటు తిరిగి ఇటు తిరిగి.. టిడిపి సీనియర్ నేత బొండా ఉమాపై పడింది. ఈ ఘటనకు పాల్పడింది ఐదుగురు యువకులని.. వారంతా మైనర్ లేనని ప్రచారం జరుగుతోంది. అయితే ఇప్పుడు బోండా ఉమా అనుచరుడిని పోలీసుల అదుపులోకి తీసుకున్నారు. వాళ్ల నుంచి స్టేట్మెంట్లు తీసుకొని ఉమా పై కేసుల నమోదుకు ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. సకల శాఖ మంత్రి సజ్జల రామకృష్ణారెడ్డి డైరెక్షన్లో పోలీసులు ప్లాన్ చేస్తున్నట్లు టిడిపి నేతలు అనుమానిస్తున్నారు.వాస్తవానికి బోండా ఉమాను ఏనాడో టార్గెట్ చేశారు. పల్నాడులో ఆయనపై దాడి కూడా జరిగింది. పోలీస్ కేసులకు సంబంధించి చిక్కలేదు. ఇప్పుడు ఈ గులకరాయి దాడి ఎపిసోడ్ ని తీసుకుని అరెస్టు చేయాలని చూస్తున్నట్లు తెలుస్తోంది. అందుకే ఇప్పుడు వడ్డేర బస్తీలో పిల్లలను పావులుగా వాడుకుంటున్నారు. వారిచ్చిన స్టేట్మెంట్తో బోండా ఉమా అనుచరుడిపై పడ్డారు. ఆయన ఇచ్చిన స్టేట్మెంట్ ప్రకారం ఇప్పుడు బోండా ఉమా పై చర్యలకు ఉపక్రమించనున్నారు. అయితే ఈ బలవంతపు స్టేట్మెంట్లు న్యాయస్థానంలో పనిచేయవు. కానీ ఎన్నికల ముంగిట ఇబ్బంది పెట్టాలనుకుంటున్న తరుణంలో.. ఉమాను అరెస్ట్ చేసే చాన్స్ కనిపిస్తోంది.

# గన్నవరం ..ఎవరికి వరం

విజయవాడ, ఏప్రిల్ 19 ఏపీలో అత్యంత కీలక నియోజకవర్గాల్లో గన్నవరం ఒకటి. అక్కడ వల్లభనేని వంశీ మోహన్ ప్రాతినిధ్యం వహించడమే అందుకు కారణం. గత ఎన్నికల్లో టిడిపి ఎమ్మెల్యేగా గెలిచిన ఆయన వైసీపీలోకి ఫిరాయించారు. వైసీపీ నుంచి ఎన్నికైన ఎమ్మెల్యేల కంటే ఘోరంగా తెలుగుదేశం నాయకత్వంపై మాట్లాడడంలో వంశీ ముందుండేవారు. అందుకే ఈసారి ఎలాగైనా వంశీని ఓడించాలని టిడిపి ప్రయత్నిస్తోంది. బలమైన అభ్యర్థిని బరిలో దించుతోంది. ఎట్టి పరిస్థితుల్లో వంశీ గెలవకూడదు అన్న కృత నిశ్చయంతో టిడిపి ఉంది.గన్నవరం తెలుగుదేశం పార్టీకి కంచుకోట. 2009, 2014, 2019 ఎన్నికల్లో వరుసగా ఆ పార్టీయే గెలుస్తోంది. అయితే ఇందులో రెండుసార్లు వంశి ఎమ్మెల్యేగా గెలవగా.. గత ఎన్నికల్లో గెలిచిన తర్వాత వైసీపీలోకి ఫిరాయించారు. ఈ ఎన్నికల్లో వల్లభనేని వంశీ వైసీపీ అభ్యర్థి అయ్యారు. గత ఎన్నికల్లో ఆయనపై పోటీ చేసిన వైసీపీ అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావు ఇప్పుడు టిడిపి అభ్యర్థిగా మారారు. వంశీ వైసీపీలోకి ఫిరాయించడంతో.. వైసీపీలో ఉన్న యార్లగడ్డ వెంకట్రావును టిడిపిలోకి రప్పించి టికెట్ కట్టబెట్టారు. ప్రస్తుతం ఈ ఇద్దరూ పోటా పోటీగా ప్రచారం చేసుకుంటున్నారు. గెలుపు పై గట్టి ధీమాతో ఉన్నారు.యార్లగడ్డ వెంకట్రావు బలమైన అభ్యర్థి. ఈ నియోజకవర్గ టిడిపికి కంచుకోట కావడంతో కలిసి వచ్చే అంశం. పైగా వల్లభనేని వంశీ మోహన్ చంద్రబాబు భార్యపై అనుచిత వ్యాఖ్యలు చేయడంతో.. నియోజకవర్గంలోని కమ్మ సామాజిక వర్గం ఏకతాటి పైకి వచ్చింది. తెలుగుదేశం పార్టీకి అండగా నిలుస్తోంది. మరోవైపు ప్రభుత్వ వ్యతిరేకత స్పష్టంగా ఉంది. గత ఎన్నికల్లో తక్కువ మెజారిటీతో యార్లగడ్డ వెంకట్రావు ఓడిపోయారు. ఆయనపై ప్రజల్లో సానుభూతి వ్యక్తం అవుతోంది. మరోవైపు వల్లభనేని వంశీ మోహన్ కు వ్యక్తిగత ఇమేజ్ ఉంది. వైసిపి ప్రభుత్వం పెద్ద ఎత్తున సంక్షేమ పథకాలు అమలు చేస్తుండడంతో కలిసి వస్తుందని వంశీ భావిస్తున్నారు. అయితే ఇరుపాక్షాల్లో కూడా విజయంపై ధీమా కనిపిస్తోంది. అందుకే ఇక్కడ గెలుపోటములను అంచనా వేయడం కష్టతరంగా మారుతోంది.

# ఏపీలో వారసులొస్తున్నారు...

తిరుపతి, ఏప్రిల్ 19 ఎన్నికల్లో రాజకీయ వారసులు హాట్ టాపిక్. అన్ని పార్టీల నుంచి చాలామంది వారసులు బరిలో దిగారు. ప్రధానంగా వైసీపీ నుంచి చాలామంది వారసులకు టికెట్లు లభించాయి. తాము యాక్టివ్ గా ఉన్న సమయంలోనే వారసులకు లైన్ క్లియర్ చేయాలని చాలామంది నేతలు భావించారు. తమ పలుకుబడిని ఉపయోగించుకుని టిక్కెట్లు దక్కేలా చేశారు. అయితే ఇలా బరిలో దిగిన వారసులు గెలుపొందుతారా? లేదా? అన్న బలమైన చర్చ నడుస్తోంది.అధికారపక్షం వైసిపి తో పాటు టిడిపి నుంచి పెద్ద ఎత్తున వారసులు బరిలో దిగారు. అధికార వైసీపీ నుంచి తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి కుమారుడు అభినయ్ రెడ్డి, చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కుమారుడు మోహిత్ రెడ్డి, బందరు ఎమ్మెల్యే పేర్ని నాని కుమారుడు కృష్ణమూర్తి, రామచంద్రపురం ఎమ్మెల్యే పిల్లి సుభాష్ కుమారుడు సూర్యప్రకాష్, గుంటూరు తూర్పు ఎమ్మెల్యే ముస్తఫా కుమార్తె ఫాతిమాకు వైసిపి హై కమాండ్ అవకాశం ఇచ్చింది. అయితే ఇందులో గుంటూరు, బందరు వరకు పరవాలేకున్నా.. చంద్రగిరి,తిరుపతి, రామచంద్రపురంలో ఇబ్బందికరంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఇక్కడ వారు టఫ్ ఫైట్ ఎదుర్కొంటున్నట్లు సమాచారం.తెలుగుదేశం పార్టీకి సంబంధించి కోవూరు నుంచి ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సతీమణి ప్రశాంతి రెడ్డి, ప్రత్తిపాడు నుంచి ఇటీవల మృతి చెందిన పరుపుల రాజా సతీమణి సత్యప్రభ, వెంకటగిరి నుంచి మహిళా కోటాలో మాజీ ఎమ్మెల్యే కోరుగొండ్ల రామకృష్ణ కుమార్తె లక్ష్మి ప్రియ, శ్రీకాళహస్తి నుంచి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి కుమారుడు సుధీర్ రెడ్డి, కమలాపురం నుంచి పుత్తా నరసింహారెడ్డి కుమారుడు చైతన్య రెడ్డి, పుట్టపర్తి నుంచి పల్లె రఘునాథ్ రెడ్డి కోడలు సింధూర రెడ్డి, కదిరి నుంచి మాజీ ఎమ్మెల్యే కందికుంట ప్రసాద్ సతీమణి యశోదాదేవి పోటీ చేస్తున్నారు. వీరు సైతం వైసీపీ అభ్యర్థుల నుంచి గట్టి ఫైట్ ఎదుర్కొంటున్నారు. ప్రచార పర్వంలో బిజీగా ఉన్నారు. గెలుపు కోసం సర్వశక్తులు ఒడ్డుతున్నారు. మరి ఎంత వరకు సక్సెస్ అవుతారో చూడాలి.

# ఓటు ఫర్ హోమ్... ఎవరికి ఎలా

విజయవాడ, ఏప్రిల్ 19, ఎన్నికల విధులు నిర్వహించే ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ అవకాశం ఉంటుంది. రాష్ట్రంలో మే 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కమిషన్ ఇంటి వద్ద నుంచి ఓటు వేసే అవకాశం కల్పించింది.ఇంటి వద్ద నుంచి ఓటు వేసే అవకాశాన్ని ఎన్నికల కమిషన్ కొందరికే అవకాశం కల్పించింది. పోలింగ్ బూత్ కు రాలేని ప్రత్యేక ప్రతిభావంతులు, వృద్దులకు మాత్రమే ఈ అవకాశం ఇచ్చింది. పోలింగ్ బూత్ కు వచ్చే వారికి ఈ పోస్టల్ బ్యాలెట్ అవకాశం లేదు. నడవలేని స్థితిలో తీసుకెళ్లలేని వారికి మాత్రమే ఈ సదుపాయం కల్పించింది. పోలింగ్ కేంద్రాల వద్ద కూడా ప్రత్యేక ప్రతిభావంతులకు కావాల్సిన ర్యాంప్ లు, వీల్ చైర్స్ అందుబాటులో ఉంటాయి.ఇంటి నుంచి ఓటు వేసే వారిని ఇప్పటికే ఆయా ఆర్వోల పరిధిలో గుర్తించారు. సంబంధిత ఎన్నికల అధికారులు వారి ఇంటికి వెళ్లి ఫారం 12డి ని అందజేస్తారు. ఈ ఫారం నింపి తమ బీఎల్వో లకు అందజేయాల్సి ఉంటుంది. దరఖాస్తు ను క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరం అర్హులైతే తప్పకుండా పోస్టల్ బ్యాలెట్ ను వారికి అందజేస్తారు. దరఖాస్తు సమయంలో పోలింగ్ కేంద్రానికి వచ్చి ఓటు వేస్తామని చెబితే అలాంటి వారికి ఫారం 12డి ఇవ్వరు.ఇంటి నుంచి ఓటు వేసే అవకాశం పొందిన అర్హులు నుంచి రహస్య పద్దతిలో ఓటింగ్ నిర్వహించేందుకు నోడల్ అధికారులను ఆయా జిల్లా ఎన్నికల అధికారులు నియమించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వాహనం లో ఓటర్ నివాసానికి పోలింగ్ సిబ్బంది చేరుకుంటారు. ఈ సిబ్బందిలో ఇద్దరు పోలింగ్ అధికారులు, ఒక పోలీస్ శాఖ సిబ్బంది, ఒక వీడియో గ్రాఫర్ ఉంటారు. ముద్రించిన పోస్టల్ బ్యాలెట్ ను వారికి అందించి రహస్యంగా ఓటు వేయిస్తారు. దానిని ఓటర్ బ్యాలెట్ బాక్స్ లో వేసేంత వరకు అంత రహస్యంగా ఉంటుంది. ఓటింగ్ ముందస్తుగా జరుగుతుంది. దీనికి సంబంధించిన వివరాల కోసం మీ పరిధిలోని బీఎల్వోను సంప్రదించగలరు.

# సీఎం జగన్ సమక్షంలో వైకాపాలో చేరికలు

కాకినాడ ,కాకినాడ జిల్లా రాజానగరం నియోజకవర్గం ఎస్.టి.రాజపురం నైట్ స్టే పాయింట్ వద్ద జనసేన, తెలుగుదేశం, కాంగ్రెస్ పార్టీల నుంచి ముఖ్యమంత్రి శ్రీ వైయస్.జగన్ సమక్షంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో కీలక నేతలు చేరారు. ప్రత్తిపాడు నియోజవర్గం టీడీపీ నుంచి వైయస్సార్సీపీలో చేరిన ఏలేశ్వరం నగర పంచాయితీకి చెందిన మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పైలా సత్యనారాయణ కుమారుడు పైలా బోసు, టీడీపీ పట్టణ అధ్యక్షుడు సతివాడ రాజేశ్వరరావు, టీడీపీ కౌన్సిలర్ జి.వీర్రాజు, చింతల పాండవులు, పలువురు ఇతర నేతలు చేరారు.

# బద్వేల్ అసెంబ్లీలో కూటమిది షో మాత్రమే

బద్వేలు ,బద్వేలు అసెంబ్లీ నియోజకవర్గంలో కూటమిది కేవలం షో గా మాత్రం మిగిలింది. క్షేత్రస్థాయిలో పరిస్థితి చాలా బలహీనంగా ఉంది. ముఖ్య నాయకులు వచ్చినప్పుడు మాత్రం హడావుడి చేయడం తప్ప ప్రజల్లో కూటమి అభ్యర్థి పట్ల నమ్మకం కల్పిస్తామని మూడు పార్టీల నాయకులు ఏమాత్రం చేయడం లేదు. ఇదే విషయాన్ని రాజకీయ పరిశీలకులు విశ్లేషకులు చెబుతున్నారు. బద్వేల్ అసెంబ్లీ స్థానంలో కూటమి తరపున బిజెపి అభ్యర్థిగా బొజ్జ రోశయ్య పోటీ చేస్తున్నారు. ఈయన నెలరోజుల క్రితం వరకు తెలుగుదేశం పార్టీ ఇన్చార్జిగా బద్వేల్ అసెంబ్లీకి ఉన్నారు. పొత్తుల్లో భాగంగా బద్వేల్ అసెంబ్లీ స్థానం బిజెపికి కేటాయించారు. బిజెపికి బద్వేల్ అసెంబ్లీ స్థానం కేటాయించక ముందు వరకు తెలుగుదేశం పార్టీ నియోజకవర్గంలోని ఏడు మండలాల్లో ఎంతో బలంగా ఉంది. ఒక్కసారిగా బద్వేల్ అసెంబ్లీ స్థానం బిజెపి కేటాయించడం టిడిపి ఇన్చార్జిగా ఉన్న బొజ్జ రోశయ్య తప్పనిసరి పరిస్థితుల్లో బిజెపిలో చేరడం ఆయన పార్టీలో చేరిన కేవలం రెండు రోజుల్లోనే బద్వేలు అసెంబ్లీ బిజెపి అభ్యర్థిగా ప్రకటించడం చక చక జరిగిపోయాయి. కానీ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ఒక్కసారిగా మారలేక పోయారు. ఇప్పటికీ మెజార్టీ నాయకులు కార్యకర్తలు బిజెపి వైపు ఏమాత్రం ఆసక్తి చూపడం లేదు. తప్పనిసరి పరిస్థితుల్లో ప్రచారాల్లో పాల్గొంటున్నారు. కానీ అసలు విషయం మాత్రం ఏమాత్రం బయటికి చెప్పడం లేదు. బద్వేల్ అసెంబ్లీ రిజర్వు అయిన తర్వాత ఇప్పుడు జరిగే ఎన్నిక ఐదవది. గత నాలుగు ఎన్నికల్లోను తెలుగుదేశం పార్టీ అభ్యర్థులు విజయం సాధించలేకపోయారు. ఐదోసారి జరిగే ఎన్నికల్లో బద్వేల్ అసెంబ్లీ లో తెలుగుదేశం పార్టీ జెండా ఎగురవేస్తామని పార్టీ ముఖ్య నాయకులు ఎన్నో సందర్భాల్లో పలు సమావేశాల్లో గంటాపరంగా చెబుతూ వచ్చారు. కానీ సీన్ రివర్స్ అయింది. బద్వేల్ అసెంబ్లీలో నాలుగు సార్లు గెలవని తెలుగుదేశం పార్టీ ఐదోసారి గెలుస్తుంది అనే నమ్మకం లేని పార్టీ అధిష్టానం ఈ స్థానాన్ని బిజెపికి ఇచ్చి ఉంటుందని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. బద్వేల్ అసెంబ్లీ బిజెపి అభ్యర్థిగా ఉన్న బొజ్జ రోశయ్య సౌమ్యుడు అని చెప్పాలి. కానీ నియోజకవర్గంలోని ఏడు మండలాల్లో ఆయనకంటూ సొంత బలం లేదు. అలాగే బిజెపి కూడా బలం లేదు ఏ ఏ మండలాల్లో బిజెపికి ఎంతమంది నాయకులు ఉన్నారు. కార్యకర్తలు ఉన్నారు అనే విషయాన్ని వేళ్ళ మీద లెక్కపట్టవచ్చు. బిజెపికి మద్దతిస్తున్న తెలుగుదేశం జనసేన పార్టీలకు బలం ఉందనే చెప్పాలి. తెలుగుదేశం పార్టీకి టిక్కెట్ వస్తుందని ముందుగానే అనుకున్నప్పటికీ ప్రయోజనం లేకుండా పోయింది. బద్వేలు అసెంబ్లీలో తెలుగుదేశం పార్టీని ఈసారి ఎలాగైనా గెలిపించాలని మాజీ ఎమ్మెల్యే విజయమ్మ ఆధ్వర్యంలో ఆమె కుమారుడు పార్టీ యువ నేత రితేష్ కుమార్ రెడ్డి నియోజకవర్గంలోని ఏడు మండలాల్లో దాదాపు 310 కిలోమీటర్లు పైగా పాదయాత్ర చేసి ప్రజల అభిమానాన్ని పొందారు. నియోజకవర్గ రాజకీయ చరిత్రలో ఇప్పటివరకు ఏ రాజకీయ నాయకుడు కూడా పాదయాత్ర చేయలేదు. రితేష్ కుమార్ రెడ్డి పాదయాత్రకు నియోజవర్గ ప్రజల నుండి భారీ స్పందన వచ్చింది. జరగబోయే ఎన్నికల్లో బద్వేల్ అసెంబ్లీలో తెలుగుదేశం పార్టీ జెండా ఎగురవేస్తుందని రాజకీయాలకు

**క్షేత్రస్థాయిలో పూర్తి బలహీనం**

**ముఖ్య నాయకులు వచ్చినప్పుడు మాత్రమే హడావుడి**

**నాయకులను నమ్మలేకపోతున్నా కార్యకర్తలు, వ్యక్తిగత అభిమానులు**

**సొంత బలం లేని బిజెపి అభ్యర్థి...ఏడు మండలాల్లో బిజెపి బలం నామ మాత్రమే**

**అసెంబ్లీ ఎన్నికల్లో నాలుగు సార్లు తెలుగుదేశం పార్టీ ఘోరపరాజయం**

**అభ్యర్థి విజయం కోసం జనసేన సర్వ శక్తులుఉపయోగం ఉ ఒడేనా ?**

అతీతంగా అందరూ భావించారు. కానీ ఇప్పుడు సీన్ రివర్స్ అయింది ఎప్పుడైతే బద్వేల్ అసెంబ్లీ స్థానం పొత్తుల్లో భాగంగా బిజెపికి ఇవ్వడం జరిగిందో అప్పుడే ప్రత్యర్థి పార్టీకి పగ్గాలు ఇచ్చినట్లు అయిందని రాజకీయ పరిశీలకులు చెబుతున్నారు. అభ్యర్థి బొజ్జ రోశయ్య విజయం కోసం జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు ఎంతో కష్టపడి పనిచేస్తున్నారు. ప్రజల వద్దకు వెళ్లి కమలం గుర్తుకు ఓట్లు వేయాలని అభ్యర్థిస్తున్నారు. మూడు పార్టీల నాయకులు సూపర్ సిక్స్ పథకాల గురించి ప్రజలకు వివరిస్తూ ఓట్లు అడుగుతున్నారు. కానీ ఆశించిన ఫలితం మాత్రం రావడం లేదు. తెలుగుదేశం పార్టీ సైకిల్ గుర్తు ఉండి ఉంటే ఆ కథ వేరుగా ఉండేదని మెజార్టీ ఓటర్లు బహిరంగంగా చెబుతున్నారు. ఆ కూటమి నాయకులు కార్యకర్తలు ప్రచారం కూడా చేయవలసిన అవసరం ఉండేది కాదని వారు అంటున్నారు. ప్రధానంగా మూడు సామాజిక వర్గాలకు చెందినవారు కమలం గుర్తుకు ఓట్లు వేసే ప్రసక్తి ఉండదని చెబుతున్నా.రు అభ్యర్థి ఎవరో మాకు తెలియదు మేము ఎప్పుడు కూడా చూడలేదు మా తెలిసింది సైకిల్ గుర్తు ఒకటే ఇప్పుడు అసెంబ్లీ బ్యాలెట్ మిషన్ లో సైకిల్ గుర్తు ఉండదు అలాంటప్పుడు ఏదో ఒక గుర్తుకు ఓట్లు వేస్తే ఏమవుతుంది కాగా బద్వేల్ అసెంబ్లీలో కూటమి అభ్యర్థి విజయంపై రాజకీయ పరిశీలకులు విశ్లేషకులు ఇప్పటినుంచి పెదవి విరుస్తున్నారుబద్వేలు అసెంబ్లీలో కూటమి అభ్యర్థి విజయం పగటి కలగా మారిందని చెప్పాలి. ఇప్పటికే నాలుగు సార్లు ఓటమి పాలైన తెలుగుదేశం జరగబోయే ఎన్నికల్లో కుటుంబ అభ్యర్థిని గెలిపిస్తామని చెప్పుకుంటున్నారు పార్టీ జరిగే ఎన్నికల్లో తప్పకుండా విజయం సాధిస్తామని చెప్పు ఉంటుంది బద్వేలు అసెంబ్లీ లో గెలవబోతున్నామని ప్రతి సమావేశంలో నాయకులు చెబుతున్నారు. కానీరాజకీయ విశ్లేషకులు పరిశీలకు మాట మరో విధంగా ఉంది ఈ విషయాన్ని పార్టీ నాయకులు జీవించుకోలేకపోవచ్చు కానీ వాస్తవం ఇదేఏడాది మార్చి ఏడవ తేదీ నాటికి వచ్చిన ప్రముఖ సర్వే ప్రకారం తెలుగుదేశం పార్టీకి కేవలం 31 శాతం ప్రత్యర్థి పార్టీ వైకాపాకు 57 శాతం ప్రజా ఆదరణ ఉ ఒదని స్పష్టంగా చెప్పకనే చెప్పింది ఇటీవల కాలంలో తెలుగుదేశం పార్టీలోకి నియోజకవర్గంలోని ఏడు మండలాల్లో వలసలు వెల్లువెత్తుతున్నాయి ఇది ఎవరు కూడా కాదనలేని బహిరంగ నిజం కానీ వీరిలో 70 శాతం మంది గతంలో తెలుగుదేశం పార్టీలో ఉన్నవారే వారి రాజకీయ భవిష్యత్తును ఆలోచించుకొని ముందుగా పసుపు కండువాలు కప్పుకుంటున్నారు. ఇది కూడా నగ్నసత్యంరాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం కాయంగా కనిపిస్తుందని బద్వేల్ లో ఏమాత్రం నమ్మకము లేదని కొందరు నిర్భయంగా చెబుతున్నారు ముందుగా పసుపు కండువా కప్పుకుంటే వైయస్సార్సీపీలో ఉన్నప్పుడు తాము చేసిన దౌర్జన్యాలు భూముల కబ్జాలు బయటికి రాకుండా ఉంటాయని వారు ధైర్యంగా చెబుతున్నారు యువనేత సమన్వయకర్త మాజీ ఎమ్మెల్యే విజయమ్మ కుమారుడు రితేష్ కుమార్ రెడ్డి చేస్తున్న పాదయాత్ర ఆ పార్టీకి కలిసి వస్తుందా అని ఆ పార్టీ పరిశీలకులు రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. గత రెండు దశాబ్దాలుగా బద్వేల్ లో తెలుగుదేశం పార్టీ ప్రతి ఎన్నికల్లోను ఓటమి పాలవుతుంది పార్టీ ఓటమికి కారకులు ఎవరో అందరికీ బాగా తెలుసు పార్టీలోని కొన్ని చీడ పురుగులు కోటరీ ఇందుకు ప్రధాన కారణం ఇది అందరికీ తెలిసిన బహిరంగ రహస్యం. ఈ విషయాన్ని మాజీ ఎమ్మెల్యే విజయమ్మ రితేష్ కుమార్ రెడ్డి ఇప్పటికీ గుర్తించలేకపోవడం విచార కారం. గతంలో ఏ రాజకీయ పార్టీ చేయని విధంగా తెలుగుదేశం పార్టీ యువనేత రితేష్ కుమార్ రెడ్డి బద్వేలు అసెంబ్లీలోని ఏడు మండలాల్లో దాదాపు 310 కిలోమీటర్లు పాదయాత్ర చేశారు రాబోయే ఎన్నికల్లో బద్వేలు నియోజకవర్గంలో ఇప్పుడు బిజెపి జెండా ఎగుర వేయవలసి ఉంది. ఒక్కసారి గతం పరిశీలిస్తే బద్వేల్ అసెంబ్లీలో కూటమి జెండా ఎగర పోతే తెలుగుదేశం పార్టీ రాష్ట్ర పార్టీ కార్యాలయానికి రావలసిన అవసరం లేదని తాము మరో దారి చూసుకుంటామని పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బద్వేల్ లో జరిగిన పాదయాత్రలో ప్రజలందరి సమక్షంలో బహిరంగంగా చెప్పడం జరిగింది. నాలుగు ఎన్నికల్లో ఓటమి పాలైన తెలుగుదేశం పార్టీ రాబోయే ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలని సర్వ శక్తులు ఒడ్డుతుంది, అందులో భాగమే రితేష్ కుమార్ రెడ్డి పాదయాత్ర. బద్వేలు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీది బలమా? వాప? అనే విషయం ఇప్పటికీ ఆ పార్టీ పరిశీలకులకు రాజకీయ విశ్లేషకులకు అర్థం కావడం లేదు పార్టీకి ప్రజా బలము ఉంటే పాదయాత్రలు ఎందుకని సూటిగా ప్రశ్ని స్తున్నారు.పెయిడ్ నాయకులు కార్యకర్తలు కారణంగానే రితేష్ పాదయాత్ర విజయవంతమైందని చెప్పుకుంటున్నారని వైకాపా నాయకులు ఇప్పటికీ ఆరోపణ చేస్తున్నారు ఇందులో నిజం కూడా లేకపోలేదు గత రెండు వారాలుగా బద్వేల్ అసెంబ్లీలో తెలుగుదేశం పార్టీ కొంత స్పీడ్ గానే ఉంది కానీ పార్టీ అభ్యర్థి విజయం డౌట్ అని రాజకీయ విశ్లేషకులు పరిశీలకులు ఇప్పటికే ఒక అంచనాకు వచ్చారు 2019 ఎన్నికలోను ఇలాగే డాంబికాలు పలికి బొక్క బోర్ల పడ్డారని వారు అంటున్నారు బద్వేల్ అసెంబ్లీలో జరిగే ఎన్నికల్లో కూటమి విజయం జీవన్మరణ సమస్యగా మారింది మూడు పార్టీలు ఎంతో కష్టపడి పనిచేస్తున్నప్పటికీ ప్రజలను ఆకట్టుకోలేక పోతున్నాయి ఇదే విషయాన్ని రాజకీయ పరిశీలకులు బహిరంగంగానే చెబుతున్నారు

# తులసి దాస్ హనుమాన్ చాలీసాను హిందీ నుండి తెలుగులోకి అనువదించిన గేయ రచయిత ఎమ్మెస్ రామారావు

## -నేడు ఆయన వర్ధంతి




తులసి దాస్ హనుమాన్ చాలీసాను హిందీ నుండి తెలుగులోకి అనువదించిన గేయ రచయిత ఎమ్మెస్ రామారావు...ఎమ్మెస్ రామారావు పూర్తిపేరు మోపర్తి సీతారామారావు. ఈయనకు సుందర దాసు అనే బిరుదు ఉంది. ఈయన తెలుగు చలనచిత్ర చరిత్రలో మొట్టమొదటి నేపథ్య గాయకుడు. 1944 లో ప్రఖ్యాత సినీ దర్శక నిర్మాత వై.వి.రావు తన తాహసీల్దార్ చిత్రంలో ఎమ్మెస్ చేత మొదటి సారిగా ఈ రేయి నన్నొల్ల నేరవా రాజా అనే ఎంకి పాట పాడించాడు. గేయ రూపంలో ఈయన రచించి గానం చేసిన రామయణ భాగం సుందరకాండము ఎమ్మెస్ రామారావు సుందరకాండ గా సుప్రసిద్ధం. తులసీదాసు రచించిన హనుమాన్ చాలీసాను తెలుగులోకి అనువదించి ఆకాశవాణిలో పాడారు. ఈ రెండూ ఈయనకు మంచి గుర్తింపును, ఖ్యాతిని తెచ్చిపెట్టాయి.తొలినాళ్లు ఎమ్మెస్ రామారావు 1921 మార్చి 7 న గుంటూరు జిల్లా అమృతలూరు మండలానికి చెందిన మోపర్రు గ్రామంలో జన్మించారు. ఈయన తల్లిదండ్రులు మోపర్తి రంగయ్య మరియు మంగమ్మ గార్లు సీతారామ భక్తులు. చిన్నతనం నుండే రామారావు గారు పాటలు పాడుతుండేవారు. ఈయన విద్యాభ్యాసము నిడుబ్రోలు ఉన్నత పాఠశాలలో మరియు గుంటూరు హిందూ కళాశాలలో జరిగింది. రామారావు గారికి 1942 లో లక్ష్మీ సామ్రాజ్యంతో వివాహం జరిగింది. వీరికి ఒక కుమార్తె (వెంకట సరోజిని) మరియు ఇద్దరు కుమారులు (బాబూరావు, నాగేశ్వరరావు)సినీరంగంలో...ఇంటర్మీడియేట్ రెండవ సంవత్సరం చదువుతున్న రోజుల్లో (1941 లో) అంతర్ కళాశాలల లలిత సంగీత పోటీలో మొదటి బహుమతి గెలుచుకున్నారు. న్యాయనిర్ణేతల్లో ఒకరైన అడవి బాపిరాజు చలన చిత్ర రంగంలో ప్రవేశించమని ఆయనను చాలా ప్రోత్సహించారు. 1944 లో ప్రఖ్యాత సినీ దర్శక నిర్మాత వై.వి.రావు తన తహసీల్దార్ చిత్రంలో ఎమ్మెస్ చేత మొదటి సారిగా ఈ రేయి నన్నొల్ల నేరవా రాజా అనే ఎంకి పాట పాడించారు. ఆ చిత్రంలో నాయక పాత్ర ధరించిన సి.హెచ్. నారాయణరావుకు ఇది గాత్రదానం. తెలుగు చలన చిత్ర చరిత్రలో ఇది మొట్ట మొదటి నేపథ్య గానం. తరువాత ఈయన దీక్ష, ద్రోహి, మొదటిరాత్రి, పాండురంగ మహత్యం, నా యిల్లు, సీతారామ కల్యాణము, శ్రీరామాంజనేయ యుద్ధము మొదలైన సినిమాలలో పాడారు. 1944 నుంచి 64 వరకు తెలుగు చలన చిత్రాలలో నేపథ్య గాయకునిగా మద్రాసులో నివసించిన ఆయన 5 సంవత్సరాల పాటు కర్ణాటక శాస్త్రీయ సంగీతం నేర్చుకున్నారు. కొన్ని పాటలు రాసి నల్లపిల్ల, తాజ్ మహల్, హంపి, కనీసం, హిమాలయాలకు రాలేనయ్యా, మొదలైన గ్రామఫోన్ రికార్డులు ఇచ్చారు. నీరాజనం చిత్రంలో "ఈ విశాల ప్రశాంత ఏకాంత సౌధములో నిదురించు జహాపనా" పాటలో ఎమ్మెస్ గొంతు వినిపించింది.1963 సంవత్సరాంతంలో కొన్ని కారణాల వల్ల మద్రాసు వదిలి రాజమండ్రి చేరుకుని 1974వరకు అక్కడే నివసించారు. అక్కడ నవభారతి గురుకులంలో పది సంవత్సరాలు ఉద్యోగం చేసారు. 1970 లో పెద్ద కుమారుడు బాబూరావు భారతీయ వాయుసేన ఇండియన్ ఏర్ ఫోర్స్ లో పైలట్ ఆఫీసరుగా నియమితుడైనారు. 1971లో పాకిస్థానుతో జరిగిన యుద్ధ కాలంలో అతని ఆచూకీ తెలియ లేదు. తల్లి తండ్రులిద్దరూ భయం చెంది కుమారుని క్షేమం కోసం వాయు కుమారుడైన హనుమంతుని ఆరాధించడం మొదలు పెట్టారు. తర్వాత కొంత కాలానికి అబ్బాయి క్షేమంగా ఇల్లు చేరడంతో శ్రీ హనుమానుడే వారి ఇష్ట దైవమైనాడు. ఆయన హనుమాన్ చాలీసా, సుందరకాండ వ్రాయడానికి అదే ప్రేరణ.1972 నుండి 74 వరకు తులసీదాసు హనుమాన్ చాలీసాను హిందీ నుంచి తెలుగులోనికి అనువదించారు మరియు తన పేరుతో అవినాభావ సంబంధమేర్పడ్డ సుందరకాండ గేయరచన చేశాడు. 1975 నుంచి హైదరాబాదులోని చిక్కడపల్లిలో నివసించారు. రామారావుకు 1977 సంవత్సరంలో సుందరదాసు అనే బిరుదాన్ని ఇచ్చారు. ఈయన ఏప్రిల్ 20, 1992న హైదరాబాదులో సహజ కారణాల వల్ల మరణించాడు.

# శేషచల అడవిలో అగ్ని ప్రమాదం

తిరుమల,తిరుమలలో అగ్నిప్రమాదం సంభవించింది. శేషచల అటవీ ప్రాంతంలో మంటలు ఎగసిపడ్డాయి. తిరుమలలో పొగ దట్టంగా అలముకుంది. పార్వేట మండపం ప్రాంతంలో మంటలు ఎగసిపడి శ్రీగంధం వనం చెట్లు దగ్ధమయ్యాయి. మంటలను అగ్నిమాపక, అటవీ సిబ్బంది అదుపు చేశారు. ఎండలతో అగ్నిప్రమాదం జరిగిందని అధికారులు భావిస్తున్నారు. అగ్ని ప్రమాదంతో వన్యప్రాణులు బయటకు వచ్చే అవకాశం ఉంది.

# హిందూపురంలో మూడవసారి బాలయ్య నామినేషన్

హిందూపురం,హిందూపురం తెదేపా అభ్యర్థిగా నందమూరి బాలకృష్ణ మూడోసారి నామినేషన్ వేశారు. తన సతీమణి వసుంధరతో కలిసి హిందూపురం ఆర్వో కార్యాలయంలో రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలు అందజేశారు. హిందూపురంలో ఇప్పటికే వరుసగా రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన బాలయ్య.. ఈ ఎన్నికల్లో గెలిచి హ్యాట్రిక్ కొట్టేందుకు సిద్ధమవుతున్నారు. ఈ నామినేషన్‌కు భారీగా తెదేపా, జనసేన, భాజపా కార్యకర్తలు తరలివచ్చారు.

# పార్టీ కార్యాలయమే వైద్యశాల,రాజకీయరంగమైన వైద్యరంగమైన సేవ చేయడమే సింహాద్రి సత్యనారాయణ

మచిలీపట్నం,మచిలీపట్నం పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న డాక్టర్ సింహాద్రి చంద్రశేఖర్ శుక్రవారం మచిలీపట్నం పార్లమెంట్ వైఎస్ఆర్సిపి కార్యాలయాన్ని శాసనసభ్యులు పేర్ని వెంకటరామయ్య ( నాని) వైఎస్ఆర్సిపి అసెంబ్లీ అభ్యర్థి పేర్ని కృష్ణమూర్తి (కిట్టు) తో కలిసి ప్రారంభించారు. పార్టీ కార్యాలయంలో అనారోగ్యంతో సలహా కోసం వచ్చిన రోగులని అక్కడే వైద్య సేవలు చేయడం అందర్నీ ఆశ్చర్యపరిచారు. డాక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి ప్రజలకు మంచి పరిపాలన అందించారని ఆయన ప్రవేశపెట్టిన పథకాలు పేద ప్రజలకు ఇంతకాలం ఉపయోగపడిందన్నారు. ఎక్కడికి వెళ్ళినా జగన్ సంక్షేమ పథకాలు అన్ని రకాల వర్గాలు బ్రహ్మరథం పడుతున్నారని వైఎస్ఆర్సిపి పార్టీ విజయం తథ్యం అని ధీమా వ్యక్తం చేశారు.

# పండుగ వాతావరణం లో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి నామినేషన్

పుంగనూరు,పుంగనూరు అసెంబ్లీ వైకాపా అభ్యర్థిగా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి నామినేషన్ దాఖలు చేసారు. నామినేషన్ కార్యక్రమానికి సుమారు 40 వేల మంది తరలివచ్చారు. పుంగనూరు రోడ్లు జనసంద్రంగా మారిరాయి. ముందుగా పుంగనూరు హనుమంతరాయదిన్నే లో కొలువైన శ్రీ ఆంజనేయ స్వామి కుటుంబసమేతంగా మంత్రి దర్శించుకున్నారు. తరువాత భారీ ర్యాలితో వెళ్లి నామినేషన్ దాఖలు చేసారు.పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ నేను పుంగనూరు నియోజకవర్గం వైఎస్సార్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్నా. వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నన్ను ఇక్కడ అభ్యర్థిగా మరోమారు నిలబెట్టారు. పుంగనూరు నియోజకవర్గం ను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేశాం. సిఎం వైయస్ జగన్ సహకారంతో 30 ఏళ్ల అభివృద్ధిని ఐదేళ్లలో చేసి చూపించామని అన్నారు. ఇచ్చిన మాట తప్పకుండా సిఎం శ్రీ వైఎస్ జగన్ అన్ని ఎన్నికల హామీలు నిలబెట్టుకున్నారు. కరోనా లాంటి మహమ్మారి ప్రపంచాన్ని కబళించినా ఎక్కడా పథకాలు ఆపలేదు. మరోపక్క చంద్రబాబు నాయుడు గతంలో 600 హామీలు ఇచ్చి అన్ని విస్మరించారు. చెప్పిన మాట పై నిలబడే మన నాయకుడు శ్రీ వైఎస్ జగన్ ను మరోసారి ముఖ్యమంత్రి గా గెలిపించుకోవాలని అన్నారు. టిడిపి అభ్యర్థి పై మాట్లాడుతూ పుంగనూరు లో టిడిపి తరపున నిలబడిన వ్యక్తి అల్లర్లకు కారకుడు. గతంలో పుంగనూరు బైపాస్ లో చంద్రబాబు రోడ్ షో కి పర్మిషన్ తీసుకున్నారు. ఉన్నట్టుండి పుంగనూరు టౌన్ లోకి తీసుకొచ్చే ప్రయత్నం చేస్తే పోలీసులు అడ్డుకున్నారు. అనుమతి తీసుకోలేదని అడ్డుకున్న పోలీసులు పై రౌడీయిజం చేసి దాడికి దిగారు. ఆ ఘర్షణలో ఒక పోలీస్ కానిస్టేబుల్ తన కంటిని కోల్పోయారు. పోలీసులు పై దాడి చేస్తే, అరెస్ట్ చేయకుండా, జైలుకు పంపకుండా ఉంటారా? మళ్ళీ నేను జైలుకు పంపాను అని తప్పుడు విమర్శలు చేసిన వ్యక్తి చల్లా రామచంద్రా రెడ్డి. అలాంటి వ్యక్తిని నేడు చంద్రబాబు ఇక్కడ తమ అభ్యర్థిగా నిలబెట్టారు. కిరణ్ కుమార్ రెడ్డి పదేళ్లు అజ్ఞాతంలో ఉండి ఇప్పుడు వచ్చి ఇష్టం వచ్చినట్టు వాగుతున్నాడు. నేను కాంగ్రెస్ లో ఉండి సోనియా గాంధీ కాళ్ళకే మొక్కలేదు. కిరణ్ కుమార్ రెడ్డి కాళ్ళు పట్టుకున్నాను అని అబద్ధాలు చెప్తున్నారు. రాజశేఖర్ రెడ్డి గారు బ్రతికున్నన్ని రోజులు ఆయనతో సన్నిహితంగా ఉన్నారు. అయన మరణం అనంతరం రాజశేఖర్ రెడ్డి కుటుంభానికి వెన్నుపోటు పొడిచాడు. వైఎస్ జగన్ ను 16 నెలలు జైల్లో పెట్టింది కిరణ్ కుమార్ రెడ్డి కాదా ? జగన్ ను అరెస్ట్ చేస్తానని, రాష్ట్ర విభజన కు సహకరిస్తానని చెప్పి చిదంబరం కాళ్ళు పట్టుకున్నారు. చిదంబరం కాళ్ళు పట్టుకుని కిరణ్ కుమార్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాడు. పుట్టపర్తి సాయిబాబా చనిపోతే 10 రోజులపాటు అయన భౌతికకాయాన్ని అక్కడే ఉంచారు.

## 21న పెందుర్తిలో జరిగే సీఎం బస్సు యాత్రను జయప్రదం చేయండి



అనకాపల్లి జిల్లా పరవాడ మండలం శ్రీ ప్రస్థానం:-ఈనెల 21వ తేదీ ఆదివారం ఉదయం 8 గంటలకు పెందుర్తి కూడలిలో జరగబోవు సీఎం జగన్మోహన్ రెడ్డి బస్సు యాత్రకు పరవాడ మండల వైకాపా నాయకులు భారీగా తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రాష్ట్ర వైకాపా సీఈసీ సభ్యులు పైల శ్రీనివాసరావు పత్రికా ప్రకటన ద్వారా పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా పెందుర్తి వైయస్సార్సీపి ఎమ్మెల్యే అభ్యర్థి అన్నం రెడ్డి అదీప్ రాజ్ గెలుపు కోసం బస్సుయాత్ర ద్వారా పెందుర్తికి జగనన్న విచ్చేయుచున్నారని తెలిపారు. మండలంలో గల ఎంపీపీ, జడ్పిటిసి, వైస్ ఎంపీపీలు, సర్పంచ్లు, ఎంపీటీసీలు, మాజీ ఎంపీటీసీలు, వైకాపా ముఖ్య నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి సీఎం వై.ఎస్ జగన్మోహన్ రెడ్డికి ఘన స్వాగతం పలకాలని ఈ సందర్భంగా సీఈసీ సభ్యులు పైల శ్రీనివాసరావు కోరారు.

## పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయుడు,పి. వెంకట రమణకు ఘన సన్మానం..



దొర్ని పాడు,ఏప్రిల్:19, శ్రీ ప్రస్థానం న్యూస్:- దొర్నిపాడు మండల కేంద్రమం లోనీ జడ్పీహెచ్ పాఠశాలలో సాంఘిక శాస్త్రం ఉపాధ్యాయుడు గా విధులు నిర్వహిస్తున్న పల్నాటి వెంకటరమణకు శుక్రవారం పదవీ విరమణ పొందారు..ఈ సందర్భంగా పాఠశాలలో ఆయనకు పదవీ విరమణ మహోత్సవ కార్య క్రమం నిర్వహించారు.. అనంతరము పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయుడు పల్నాటి వెంకటరమణ,ను ఎంఈఓ.కె.రామచంద్రయ్య, ప్రధానోపా ధ్యాయులు శ్రీనివాసరావు, ఉపాధ్యాయ సిబ్బంది కలసి శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించి సత్కరించారు.. పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయుడు పి. వెంకట రమణ మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తిలో భాగంగా తమ సేవలకు గుర్తింపుగా శాలువ పూలమాలతో ఘనంగా సన్మానించి సత్కరించినందుకు గాను ఎం ఈ ఒ,ప్రధానోపాధ్యాయులు తమ సహచర ఉపాధ్యాయులకు ప్రత్యేక కృతజ్ఞతాభినంద నలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో విద్యా కమిటీ ఛైర్మెన్, వై. నర్సి రెడ్డి,ఉపాధ్యాయ సిబ్బంది,విద్యార్థుల తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు..

## బద్వేల్ లో తెలుగుదేశం బిజెపి జనసేన పార్టీల నాయకులు ప్రచారం

### ఇంటింటికి వెళ్లి ఓట్లు అభ్యర్థనకూటమి అభ్యర్థులను గెలిపించాలని విన్నపం

బద్వేలు ,బద్వేలు మున్సిపాలిటీ లో విద్యానగర్ కాలనీలో శుక్రవారం ఎన్డిఏ కూటమి అభ్యర్థి బొజ్జ రోశన్న కు కమలం గుర్తు మీద ఓటు వెయ్యాల అని మరియు కడప పార్లమెంట్ అభ్యర్థి భూపేష్ రెడ్డికి సైకిల్ గుర్తు మీద ఓటు వేయాలని గడపగడపకు వెళ్లి ప్రజలను కోరుకోవడం జరిగినది ప్రజలు ఎన్డీఏ కూటమికి ఓటు వేయడానికి సిద్ధంగా ఉన్నారు చాలా సంతోషంగా ఓటు వేస్తామని తెలియపరుస్తున్నారు ఈ ప్రచారంలో జనసేన పార్టీ సమన్వయకర్త బసవి రమేష్ తెలుగుదేశం పార్టీ బద్వేల్ నియోజకవర్గం ఇంచార్జ్ రితీష్ రెడ్డి అన్న గారు భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు శశి భూషణ్ రెడ్డి కడప పార్లమెంటు ఇంచార్జ్ బొమ్మన సుబ్బరాయుడు తెలుగుదేశం పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు వెంగళరెడ్డి జనసేన మండల నాయకులు తరుణ్ జన సైనికులు సాయి అనిల్ కుమార్ వెంకటసుబ్బయ్య సుధీర్ శివ ప్రసాద్ రెడ్డి గారు వెంకట సుబ్బారెడ్డి భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొని తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు ముఖ్యంగా మహిళలు భారీ స్థాయిలో పాల్గొన్నారు

## మండలంలోని పలు ప్రాంతాలను పలకరించిన వరుణదేవుడు.

### గాలికి కూలిన చెట్లు విద్యుత్ స్తంభాలు.







నంద్యాల/రుద్రవరం-శ్రీ ప్రస్థానం:-మండల పరిధిలోని పలు ప్రాంతాలను శుక్రవారం సాయంత్రం వరుణదేవుడు పలకరించాడు. తేలికపాటి వర్షానికి గాలి తోడు అవడంతో నరసాపురం, ముత్తలూరు, ఆలమూరు, తిప్పారెడ్డిపల్లి గ్రామాలలో చెట్లు విద్యుత్ స్తంభాలు విరిగిపడ్డాయి. అలాగే ఎల్ల వత్తుల, కోటకొండ, శ్రీరంగాపురం బీరవోలు, రుద్రవరం , కొండ మాయపల్లి, వెలగలపల్లి, రెడ్డిపల్లి, తువ్వపల్లి ఆర్ నాగులవరం, తదితర గ్రామాలలో వర్షం కురవడంతో కాస్త ప్రజలకు ఉపశమనం కలిగింది.ప్రస్తుతం బానుడి ప్రతాపంతో ఎండలు మండుతున్నాయి ఉదయం 8 గంటల నుండే ఎండ తీవ్రత పెరుగుతోంది దీంతో మధ్యాహ్నం ఓ వైపు మండుతున్న ఎండలు వడగాలి ఉండడంతో ఉక్కపోతలతో ప్రజలు అల్లాడుతున్నారు. ఈ తరుణంలో మండల కేంద్రమైన రుద్రవరం తో పాటు పలు ప్రాంతాలలో తేలికపాటి వర్షం పడడంతో భానుడి ప్రభావం కొంతమేర తగ్గి చల్లగాలి వీస్తూ ప్రజలకు కొంత మేర వేడి ఉక్కపోత నుండి ఉపశమనం కలిగినట్లయింది. ఇలాగే వర్షాలు అధికంగా కురిసి ఎండ తీవ్రత తగ్గుతే బాగుంటుందని అలా కాకుండా అరకొరగా తేలిక పాట వర్షాలు పడితే మాత్రం ఎండ వేడి ఉక్కపోతలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి ఉంటుందని ప్రజలు తెలుపుతున్నారు.

## వైసీపీ ప్రభుత్వంతోనే సంక్షేమం అభివృద్ధి సాధ్యం.

### గడపగడపకు వెళ్లి ప్రచారం నిర్వహిస్తున్న గంగుల సారికమ్మ.



నంద్యాల/రుద్రవరం-శ్రీ ప్రస్థానం:-మన రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వంతోనే సంక్షేమ పథకాలు అభివృద్ధి సాధ్యమవుతుందని వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి గంగుల బిజేంద్రా రెడ్డి సతీమణి సారిక తెలిపారు. మండల పరిధిలోని యల్లావత్తుల గ్రామంలో శుక్రవారం ఆమె వైసీపీ శ్రేణులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గ్రామంలోని ప్రతి గడపకు తిరుగుతూ అవ్వ తాత అన్న అక్క చెల్లెమ్మలను ఆప్యాయంగా పలకరిస్తూ అందరూ తమకు మద్దతు తెలుపుతూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఆళ్లగడ్డ వైసిపి అభ్యర్థి గంగుల బిజేంద్ర రెడ్డి నీ అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. గడిచిన ఐదు సంవత్సరాల కాలంలో వైసీపీ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు అందించిందని పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని ఇంతకుమించి సంక్షేమ పథకాలు పొందాలన్నా అభివృద్ధి జరగాలన్న వచ్చే ఎన్నికలలో వైసీపీ ప్రభుత్వమే మళ్ళీ అధికారంలోకి రావాలని అందుకు ప్రజలంతా మద్దతు తెలుపుతూ ఫ్యాను గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించడం జరిగిందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆళ్లగడ్డ మార్కెట్ యార్డు చైర్మన్ గంధం రాఘవరెడ్డి, కోటకొండ సర్పంచ్ దేగాని వెంకటేష్, వైసిపి నాయకుడు మదర్ సాహెబ్, గ్రామ నాయకులు లక్ష్మీరెడ్డి, నరసింహుడు కృష్ణమూర్తి, పుల్లయ్యతో పాటు ఎంపీటీసీ సభ్యుడు కాశన్న, పలువురు వైసీపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న సంక్షేమ అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి

### ఆలూరు వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి బుసినే విరుపాక్షి



హోలహర్వి మండలం ప్రస్థానం న్యూస్ ఏప్రిల్ 19:- ఆలూరు నియోజకవర్గం హోలహర్వి మండల కేంద్రంలో జె హోసళ్ళి, బాపురం, హర్ధగేరి గ్రామ ల్లో గడప గడప కార్యక్రమం లో భాగంగా ఆలూరు నియోజకవర్గం వైయస్ఆర్ ఎమ్మెల్యే అభ్యర్థి విరుపాక్షి అంగరంగ వైభవంగా జనం నీరాజనం పడుతుంటే ప్రతిపక్షాల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి హోలహర్వి మండల కేంద్రం లో టిడిపి పార్టీ నుండి జగనన్న నవరత్నాలు ఆకర్షితులై 50 కుటుంబాలు వైయస్సార్ పార్టీలో చేరడం జరిగింది ఈ సందర్భంగా ఆలూరు నియోజకవర్గ సమన్వయకర్త బుసినే విరుపాక్షి మాట్లాడుతూ.... అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో గ్రామ సీమల రూపు రేఖలు మార్చిన ఘన చరిత్ర తమ ప్రభుత్వం సొంతమన్నారు.దేశంలో ఎక్కడా లేని విధంగా గ్రామ సచివాలయ వ్యవస్థను రూపొందించి వివిధ రకాల ప్రభుత్వ సేవలను ఇంటి వద్దకే తీసుకువచ్చామన్న ఆలూరు నియోజకవర్గ సమన్వయకర్త బుసినే విరుపాక్షి ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చడమే కాకుండా చెప్పని పనులను కూడా చేసి చూపించామన్న విరుపాక్షి గ్రామాలలో ఇంటి ఇంటి ప్రచారం లో భాగంగా జనం నీరాజనం పలికారు విరుపాక్షి రాబోయే సార్వత్రిక ఎన్నికలలో నిరంతరం ప్రజల కోసం శ్రమిస్తున్న ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి మీ ఇంటి బిడ్డగా భావించి నాకు మీ ఆశీస్సులు అందించాలని కోరిన ఆలూరు నియోజకవర్గ సమన్వయకర్త బుసినే విరుపాక్షి అలాగే బివై రామయ్య పార్లమెంట్ సభ్యులుగా గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు శశికళ, కృష్ణ మోహన, మండల కన్వీనర్ పచ్చారపల్లి రామిరెడ్డి, వైస్ ఎంపిపి నాగేష్ కో కన్వీనర్ మల్లికార్జున, పచ్చారపల్లి రాఘవేంద్ర రెడ్డి, హోలహర్వి మండల యూత్ అధ్యక్షులు గంగాధర్, హనుమంత రెడ్డి, కృష్ణ, కంబారు చెన్న బసప్ప, గూళ్యం రవి, బిలెహల్ నాగరాజు, రామరాజు, జీ శివరాజు గౌడ్, పచ్చారపల్లి నాగేష్, వన్నూర్, ఈరన్న, వైఎస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బూత్ స్థాయిలో పార్టీ బలోపేతం పై బిజెపి సమీక్ష సమావేశం

వర్ధన్నపేట ,బిజెపి వర్ధన్నపేట మండల అధ్యక్షులు రాయపురపు కుమారస్వామి ఆధ్వర్యంలో మండలంలోని ఇల్లంద, కడారి గూడెం, కట్రియల గ్రామాలలోని బూత్ కమిటీల సమ్మేళనం,బూత్ స్థాయిలో చేయాల్సిన కార్యాచరణ పై సమీక్ష నిర్వహించడం జరిగింది.ఈ సమావేశంలో స్థానిక ఇతర పార్టీల నుండి నాయకులు ఏం.డి యాకూబ్ భాషా, ఎం.డి. సఫియా, సాతుపల్లి బాబు మరియు తాటికాయల కృష్ణ తదితరులను బిజెపి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. ఈ సందర్భంగా పార్లమెంట్ ఎన్నికలలో ఆరూరి రమేష్ గెలుపు కోసం బూత్ స్థాయిలో కార్యకర్తలు ఏ విధంగా పనిచేయాలి అనే విషయాలపై పార్టీ సూచనలు ఇస్తూ స్థానిక నాయకుల నుండి స్థానిక కార్యకర్తల నుండి వారి సలహాలు సూచనలు స్వీకరించడం జరిగింది.స్థానిక బూతు స్థాయిలో ఉన్న నాయకులు, కార్యకర్తలు ప్రస్తుత పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి గెలుపు ఖాయమని నరేంద్ర మోడీకి దేశవ్యాప్తంగా, ప్రపంచవ్యాప్తంగా ఉన్న పేరు ప్రఖ్యాతలు, ఆరూరి రమేష్ గెలుపుకు ఉపయోగపడతాయని,మన వరంగల్ పార్లమెంటు సీటును గెలిపించి మోడీకి కానుకగా ఆరూరు రమేష్ ని పార్లమెంటుకు పంపిస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గాడిపల్లి రాజేశ్వర్, జిల్లా ఉపాధ్యక్షులు నాంపల్లి యాకయ్య, బిజెపి నాయకులు ఇల్లందుల సుదర్శన్, ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జడ సతీష్, సోషల్ మీడియా జిల్లా కో-కన్వీనర్ కుందూరు మహేందర్ రెడ్డి, గుడ్ల సుభాష్, మండల ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి కృష్ణమూర్తి, సంపత్ రెడ్డి, కర్క సోమిరెడ్డి, చెంగల సురేష్ ,సీనియర్ నాయకులు పెద్దిరెడ్డి ,మాజీ సర్పంచ్ మంచే యాదమ్మ, పోశాల సురేష్ ,కారింగుల శ్రీనివాస్ కొట్టూరి రవి, అన్ని బూతుల అధ్యక్షులు కోఆర్డినేటర్లు బూత్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయ వలసలు నిజమేనా

### నంద్యాలలో ఎవరు గెలవబోతున్నారు

### నంద్యాలలో క్రమక్రమంగా పెరుగుతున్న టిడిపి గ్రాఫ్

ఎలక్షన్ల కోడ్ మొదలైన నాటి నుంచి నంద్యాలలో టిడిపి, వైఎస్ఆర్సిపి పార్టీకి అటు ఇటు వలసలు పెరుగుతూ వస్తున్నాయి. నిజమైన వలసలేవో తేల్చుకోలేక ఇరుపార్టీ అభ్యర్థులు అయోమయంలో పడినట్లు తెలుస్తోంది. అధికారంలో ఉన్నప్పుడు నిజమైన కార్యకర్తలను మరుస్తూ, అధికారంలోకి రావడానికి మాయ మాటలు చెప్పి కార్యకర్తలను మోసం చేస్తూ మభ్య పెడుతున్నారని ఇరు పార్టీ నాయకులు చర్చించుకుంటున్నారు. వైఎస్ఆర్సిపి పార్టీ నుంచి జోరుగా టిడిపి వైపు వలసలు పెరుగుతున్నట్టు ప్రజలు చర్చించుకుంటున్నారు. కుల, మతాల వారీగా పట్టున్న నేతల కోసం అభ్యర్థి తరపున వారు క్యూ కడుతున్నట్టు తెలుస్తుంది. పైకి అధికార పార్టీ వైపు ఉన్నామంటూనే లోలోపల టిడిపి పార్టీకి మద్దతు తెలుపుతున్నట్టు ప్రజలలో జోరుగా చర్చ నడుస్తున్నట్టు తెలుస్తోంది. ముస్లింలు, ఆర్యవైశ్యులు, బలిజలు ఇప్పటికే ఎవరిని గెలిపించుకోవాలో ఒక అంచనాకు వచ్చినట్టు తెలుస్తోంది. ఈ ఎలక్షన్స్ లో ఆర్యవైశ్యులలో ముఖ్య నాయకులు వారి కులంలో ఉన్న వారందరి చేత ఓటు వేసేలా అవగాహన కల్పిస్తున్నట్టు తెలుస్తుంది.

## సంక్షేమ పథకాల సారథిని గెలిపించుకుందాం..

### గంగుల అవంతిక రెడ్డి..





దొర్నిపాడు,ఏప్రిల్:19, శ్రీ ప్రస్థానం న్యూస్:- వాలంటరీ ల వ్యవస్థ ద్వారా గడపవద్ద కే సంక్షేమ పథకాలు అందిస్తున్న సంక్షేమ పథకాల రథ సారథి సి.ఎం. వైఎస్ జగన్ మోహన్ రెడ్డి, నీ గెలిపించు కుందాం అని గంగుల అవంతిక రెడ్డి అన్నారు..శుక్రవారం నాడు ఎన్నికల నిర్వణ లో భాగంగా మండలంలోని క్రిష్టిపాడు, అమ్మి రెడ్డి నగరం,అర్జునపురం గ్రామాలలోనీ సర్పంచ్ ల అధ్వర్యంలో గంగుల అవంతిక రెడ్డి,ఇంటి ఇంటికి వెళ్ళి కరపత్రాలను అందించి వైసిపికి ఓటు వేసి గంగుల బిజెంద్రా రెడ్డి, నీ భారీ మెజారిటీతో విజయం సాధించేలా ప్రజలందరూ కూడా ఆశీర్వదించాలని కోరారు.. ఈ సంధర్బంగా ఆమె మాట్లాడుతూ రెండవ సారి గంగుల బిజెంద్ర రెడ్డి నీ గెలిస్తే సంక్షేమం అభివృద్ధి, తో పాటు ఆళ్లగడ్డ నియోజకవరాన్ని మరింత అభివృద్ధి చేస్తారన్నారు... ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ గోపవరం అమర్నాథ్ రెడ్డి, యాదవ సంఘం కార్పొరేషన్ డైరెక్టర్ బత్తుల నాగేశ్వరరావు యాదవ్, సింగిల్ విండో చైర్మన్ భూమా చెంచి రెడ్డి,ఆయా గ్రామాల సర్పంచులు లక్కు మాధవి చంద్రశేఖర్ దంపతులు, బి శివరామిరెడ్డి,పి. మాధవి లత, ఎంపిటిసి. రాంప్రసాద్ రెడ్డి, ఉప సర్పంచ్ ఎం.మహేష్, మాజీ సర్పంచ్ ఉసేనయ్య, పల్లె శివ శంకర్ రెడ్డి, పల్లె ప్రసాద్ రెడ్డి, పల్లె ప్రసాద్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, ప్రసాద్ రెడ్డి,వైసిపి కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు..

## బాలయ్య బాబు నన్ను గుర్తు పెట్టుకుని పిలవడం ఈ జన్మకు మరువలేను

### నందమూరి అభిమాని మరియు ముస్లిం మైనారిటీ ముఖ్య కార్యదర్శి, అబ్దుల్ రహిమాన్

కౌతాళం ,బాలయ్య బాబు నన్ను గుర్తు పెట్టుకొని స్టేజి మీదకు పిలవడం ఈ జన్మకు మరువలేనని నందమూరి ఫ్యాన్స్ అభిమానిగా నేను ఉండటం ఒక గర్వకారణం అని ముస్లిం మైనారిటీ ముఖ్య కార్యదర్శి రహమాన్ ఆనందాన్ని వ్యక్తం చేశారు. మంగళవారం ఎమ్మిగనూరు, కోసిగి సైకిల్ రవాలి యాత్ర భాగంగా బాలకృష్ణ రావడంనిజంగా ఆనందంగా ఉందని అందులో స్టేజి మీద మా అభిమాని రహీం అనీ పిలవడం ఆనందానికి హద్దులు లేవు అని సినీ జీవితంలో ఓ వెలుగు ధీరుడు మనసున్న మారాజు ఫిలిం ఇండస్ట్రీని తన నటనతో మెప్పిస్తున్న ఓ హీరో నిజజీవితంలో అభిమానులు ఇంతగా అభిమానిస్తున్న మా నందమూరి బాలయ్య బాబుకు నేను జన్మజన్మల రుణపడి ఉంటానని నందమూరి బాలయ్యకు అభిమానగా ఉన్నందుకు నేను చాలా కృతజ్ఞతలు తెలుపుతున్నానని తన ఆనందాన్ని వ్యక్తం చేశారు. స్టేజి మీద వెళ్ళగానే తనను అక్కున చేర్చుకుని రంజాన్ ముబారక్ తెలిపారని అనంతరం ఏదైనా మాట్లాడు అని మైకు కూడా ఇచ్చారని అసలు ఏం మాట్లాడాలో తెలియక షాక్ లో ఉన్నానని భయపడి వద్దు ధైర్యం కూడా చెప్పారని మా తరఫున అభిమానులకు అభివందనాలు తెలపాలని తెలియజేశారు. ఇంతటి అభిమానం మా బాలయ్య బాబు చూపిస్తున్నందుకు మా అభిమానం ఇంకా పెరిగిందని అభిమానులకు తెలియజేశారు. బాలయ్య బాబు ప్రజలందరికీ నాకు రహిమాన్ అప్పుడప్పుడు కాల్ చేస్తుంటాడు నాతో మాట్లాడుతుంటాడు మా అభిమాని అని చెప్పడం నాకు చాలా గర్వంగా ఉందని ఆనందాన్ని వ్యక్తం చేశారు ఇది మాటల్లో చెప్పలేని ఆనందం మనసుల్లో చెప్పలేని అనుభతి తియ్యని జ్ఞాపకం మరువ లేని రొజు అని తెలిపారు.

## రాష్ట్రస్థాయి బాస్కెట్ బాల్ పోటీల్లో రాణించాలి.

### -డిస్టిక్ స్పోర్ట్స్ డెవలప్మెంట్ ఆఫీసర్ భూపతిరావు.

కర్నూల్, స్పోర్ట్స్ న్యూస్: కృష్ణాజిల్లా నూజివీడు పట్టణంలో ఈనెల 19 నుంచి 22 వరకు జరగబోయే 9వ ఆంధ్రప్రదేశ్ జూనియర్ బాలబాలికల బాస్కెట్బాల్ ఛాంపియన్షిప్ పోటీల్లో పాల్గొనే కర్నూలు జిల్లా జట్టుకు శుక్రవారం నాడు డిస్టిక్ స్పోర్ట్స్ అథారిటీ లోని బాస్కెట్బాల్ క్రీడా మైదానంలో క్రీడాకారులకు క్రీడా దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డిస్టిక్ స్పోర్ట్స్ డెవలప్మెంట్ ఆఫీసర్ భూపతి రావు పాల్గొని క్రీడాకారులకు క్రీడా దుస్తులు పంపిణీ చేసి అనంతరం క్రీడాకారులను ఉద్దేశించి ప్రసంగిస్తూ రాష్ట్రస్థాయి పోటీల్లో అద్భుత క్రీడా నైపుణ్యం ప్రదర్శించి జిల్లాకు మంచి పేరు తీసుకువచ్చేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మరో అతిథి రిటైర్డ్ డి.ఎస్.పి పరమేశ్వర్ రెడ్డి క్రీడాకారుల ఉద్దేశించే ప్రసంగిస్తూ చదువుతో పాటు క్రీడలు కూడా ముఖ్యమని నిత్యం సాధన చేయడం ద్వారా మెరుగైన ఫలితాలు సాధించవచ్చునని తెలిపారు

EDITED,PRINTED,PUBLISHED AND OWNED BY PERUMALLA CHENNAKESHAVULU PRINTED AT UTTEJITHA PRINTERS, H.NO: 46/801, BUDHAWARAPETA, KURNOOL DIST. - 518001, ANDHRA PRADESH, INDIA. PUBLISHED AT H.NO: 43/217A, N R PETA, KURNOOL DIST., ANDHRA PRADESH, INDIA. EDITOR : PERUMALLA CHENNAKESHAVULU.RNI No : APTEL 2020/80757